1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 22 ఏప్రిల్ 2023

## సంగారెడ్డి కలెక్టరేట్ గార్డెన్‌కు ఉత్తమ నిర్వహణ పురస్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

7వ ఉద్యాన ఉత్సవాల్లో ఈనెల 10 నుంచి 20 వ వివిధ విభాగాలలో ఉద్యాన శాఖ పురస్కారాలు ప్రధానం చేశారు. అందులో భాగంగా సంగారెడ్డి కలెక్టరేట్ గార్డెన్‌కు ఉత్తమ నిర్వహణ విభాగంలో పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డిని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారిణి సునీత, ఉప సంచాలకులు ఎంఏ సత్తార్ మరియు ఉద్యాన శాఖ సిబ్బంది, ఆర్డీవో నగేష్ , మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఈద్గా కమాన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో 3 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన ఈద్గా కమాన్ ను శుక్రవారం సాయంత్రం శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డితో కలిసి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారం భించారు. అనంతరం ఎల్ఐజి కమ్యూనిటీ హాలులో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఈద్గాలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సోహైల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నాగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల వేట

- నిరుపేదల భూములే టార్గెట్
- లే అవుట్లు చేసి అమ్మకాల జరిపే ప్రక్రియ
- ఒక్కో మున్సిపాలిటీలో 25 ఎకరాల ల్యాండ్ పూలింగ్
- అన్యాక్రాంతమవుతున్నాయనే పేరుతో సేకరణ
- భూ సేకరణకు అధికారులు కసరత్తు

**ప్రభుత్వం అసైన్డ్ భూముల వేట మొదలెట్టింది. మున్సి పాలిటీల్లో లే అవుట్లు చేసేందుకు ల్యాండ్ పూలింగ్ చేస్తుంది. ఒక్కో మున్సిపాలిటీలో కనీసం 25 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే భూమిని లే అవుట్లు చేసి విక్రయించే పనికి పూనుకుంది. పేదలకిచ్చిన అసైన్డ్ భూముల్ని తీసుకుంటున్నారు. ల్యాండ్ పూలింగ్ కింద ఎకరం భూమి ఇచ్చిన రైతుకు 600 గజాల స్థలం ఇస్తామని చెబుతోంది. ఇప్పటికే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఆయా మున్సిపాలిటీల్లో భూముల సేకరణ కోసం స్థలాల్ని గుర్తించారు.**



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అట్టి భూముల్ని సేకరించి అభివృద్ధి చేయాలని చూస్తుంది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు, అమీన్‌పూర్, తెల్లాపూర్, సంగారెడ్డి, సదాశివపేట, జహీంరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ మున్సిపాలిటీల్లో ల్యాండ్ పూలింగ్ చేస్తున్నారు. ఒక్కో మున్సిపాలిటీలో కనీసం 25 ఎకరాలు లభ్యతను బట్టి అంతకు మించి భూముల్ని సేకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పారిశ్రామికాభివృద్ధిని సాధించింది. ఈ ప్రాంతంలో గతంలో ఆయా ప్రభుత్వాలు పేదలకు భూముల్ని అసైన్డ్ చేశాయి. అసైన్డ్ చేసిన భూముల్ని వ్యవసాయం కోసం పంటలు పండించి అనుభవించాలి. వారసత్వంగా సంక్రమించడం తప్ప అమ్మడం, కొనడం నిషేదం ఉంటుంది. మారిన పరిస్థితులు, పెరిగిన అవసరాలను బట్టి వ్యవసాయ భూములు కాస్త నివాస స్థలాలుగా మారిపోయాయి. పరిశ్రమలు, వెంచర్లు, రహదారుల విస్తరణ వల్ల అసైన్డ్ భూములకు డిమాండ్ కూడా పెరిగింది. వ్యవసాయం చేయలని పరిస్థితులు ఏర్పడడంతో అసైన్డ్ దారులు వాణిజ్య అవసరాలకు వాడుతున్నారు. చాలా చోట్ల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమ వుతున్నాయి. కంపెనీలు, వెంచర్ల పేరిట అసైన్డ్ భూమ ల్ని కబ్జా చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అసైన్డ్ భూముల్ని గుర్తించేందుకు పూనుకుంది. ఆయా మున్సిపాలిటీల్లో ఎక్కడెక్కడ అసైన్డ్ భూములు న్నాయో గుర్తించాలని ఆదేశించింది. దీంతో ఆయా మున్సిపాలిటీల్లో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు అసైన్డ్ భూములను గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటికే పటాన్‌చెరు ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ చేస్తున్నారు. సదాశివపేటలో 165 సర్వే నెంబర్‌లో ఉన్న భూముల్ని తీసుకునేందుకు గుర్తించారు. మిగతా మున్సిపాలిటీల్లో కూడా అసైన్డ్ భూముల్ని గుర్తించి సంబంధిత రైతులతో మాట్లాడుతున్నారు.

### ఎకరాకు 600 గజాలు..

ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించే భూములకు నష్టపరిహారం కాకుండా స్థలం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఎకరం భూమి ఇచ్చిన రైతుకు అందులో 600 గజాల స్థలాన్ని ఇస్తారు. రైతుల నుంచి తీసుకునే భూమిలో లేఅవుట్లు చేసి విక్రయించనున్నారు. రైతులకు కేటాయించే స్థలానికి మార్కెట్ విలువ పెరగడమే కాకుండా అట్టి స్థలం కమర్షియల్‌గా మారుతుందని అధికారులు నచ్చ చెబుతున్నారు. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీల్లో అసైన్డ్ భూముల్ని గుర్తించిన అధికారులు ల్యాండ్ పూలింగ్ గురించి అవగహన కల్పించి రైతుల్ని ఒప్పించే పనిలో ఉన్నారు.

### అసైన్డ్ భూముల్లో లేఅవుట్లు..

రైతుల నుంచి ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించే అసైన్డ్ భూముల్లో ప్రభుత్వం లే అవుట్లు చేస్తుందని అధికారులు చెబుతున్నారు. ఒక్కో మున్సిపాలిటీలో కనీసం 25 ఎకరాల చొప్పున సేకరించినా సంగారెడ్డి జిల్లాలో ఉన్న 8 మున్సిపాలిటీల్లో కలిపి 200 ఎకరాల వరకు అవుతుంది. సిద్దిపేట, మెదక్ జిల్లాలోనూ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. మున్సిపాలిటీల్లోనే కాకుండా గ్రామాల్లోనూ గ్రామ కంఠం భూముల్ని గుర్తిస్తున్నారు. పట్టణ కేంద్రాలకు సమీపంలో ఉన్న గ్రామాల్లో కూడా లే అవుట్లు చేసే అవకాశముందంటున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీల్లో సేకరించే అసైన్డ్ భూమిని కమర్షియల్‌గా మార్చి లే అవుట్లు చేస్తారు. లే అవుట్లుగా మార్చిన తర్వాత వాటిని వాణిజ్య, గృహ అవసరాల కోసం విక్రయిస్తారు. ప్రభుత్వం అసైన్డ్ భూముల్ని రైతుల నుంచి లాక్కొని లే అవుట్లు చేసి వ్యాపారం చేయడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల్ని తీసుకోవడం వల్ల రైతులు నష్టపోతారని పేర్కొంటున్నారు. మున్సిపాలిటీల్లో పట్టా భూముల ధరలు ఆకాశానంటాయి. అలాగే అసైన్డ్ భూములకు కూడా మంచి డిమాండ్ వచ్చింది. అమ్మట కొనుట నిషేదమున్నందున ప్రభుత్వం లే అవుట్లు చేస్తే అట్టి భూములకు విలువ పెరుగుతుందని అధికారులు పేర్కొం టున్నారు. పటాన్‌చెరు మండలంలో పెద్దకంజర్లలో సేర్వే నెంబర్లు 120, 121, 125లో పేదలకిచ్చిన 224 ఎకరాల భూమిని వివిద అసరాల కోసం సేకరిస్తున్నారు. ఇందులో రహదారులు ఇతర అవసరాలతో పాటు లే అవుట్లు చేసేం దుకు కూడా కొంత భూమిని తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

### అసైన్డ్ భూముల గుర్తించాం

అసైన్డ్ భూముల్ని గుర్తిస్తున్నాం. ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేస్తుంది. భూములిచ్చిన రైతులకు ఎకరాలకు 600 గజాల స్థలాన్ని ఇస్తారు. అన్ని మున్సిపాలిటీల్లో కూడా భూముల్ని సేకరించేందుకు అసైన్డ్ భూముల గుర్తింపు జరుగుతుంది. ఇప్పటికే కొందరు రైతుల్ని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నాం.

– నగేష్, ఆర్డీఓ, సంగారెడ్డి

## ఘనంగా చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలను స్థానిక ఐబిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ గజమాలలతో చింతా ప్రభాకర్‌కు సత్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన భారీ కేకును ఆయనతో కట్ చేయించారు. సాంస్కృతిక కార్యక్రమం ఆలాపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీసీ చైర్మెన్ కాసాలా బుచ్చిరెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సింలు మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుక పోవడంలో కృషి చేస్తున్న చింతా ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. వచ్చే ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలన ు కోరారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మనోహర్ గౌడ్, శేఖర్, విష్ణు ముదిరాజ్, అశ్విన్ కుమార్, శ్రీకాంత్, చక్రపాణి, జలంధర్ రావు, అంజద్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అజీమ్, నియోజకవర్గలోని మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచులు ఎంపీటీసీలు, కౌన్సిలర్లు , జడ్పిటిసిలు ఎంపీపీలు నాయకులు కార్యకర్తలు శ్రేయోబిలాషులు వివిధ ప్రజాసంఘాల సంఘాల నాయకులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఐకెపి వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-తూప్రాన్, రూరల్ మనోహరాబాద్

ఐకెపి లో విధులు నిర్వహిస్తున్న వీవోఏల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మనోహరాబాద్ మండలం కేంద్రంలో వివోఏలు ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 17 నుంచి సమ్మె చేస్తున్న సెర్ప్ ఉన్నతాధికారులు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఆన్లైన్ వర్క్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారూ.వివోఏ చేస్తున్న సమ్మెపై ప్రభుత్వ అనుకూల సంఘాలు అసత్య ప్రచారాలు చేయడాని ఖండించారు. సమ్మెల పట్ల నిర్బంధం విధించడాన్ని తప్పుపట్టారు. ఓవైపు తమ హక్కుల కోసం వీవోలు సమ్మె చేస్తుంటే ధాన్యం కొనుగోలను ఏదో ఒక పద్ధతిలో కొనుగోలు చేస్తామని సెర్ప్ ఉన్నతాధికారులు మాట్లాడం తగదన్నారు. ఈ విషయంలో రాష్ట్ర సెర్ప్ సీఈవో గారు జోక్యం చేసుకొని వివోఏ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ పోరాటానికి ప్రజలు, వివిధ ప్రజా సంఘాలు, వివిధ కార్మిక సంఘాలు సంఘీభావాలు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఐకెపి వివోఏ సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మైపాల్ రెడ్డికి,అలాగే యం, యస్, జనరల్ బాడీ సమావేశానికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు కార్యక్రమంలో మంజుల, సునీతా, దేవి,కవిత, కల్పన ,మమత, అశ్విని, స్వాతి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## సురభి పరిశ్రమ ఏర్పాటును నిలిపివేయాలి

**ప్రజల ఆందోళనకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు**



నవతెలంగాణ -సంగారెడ్డి

హత్నూర మండలంలోని ఎల్లమ్మగూడ, ముచ్చర్ల, సాధుల్‌నగర్, వడ్డేపల్లి, కొనంపేట, తుర్కల ఖానాపూర్ గ్రామాల ప్రజలు కాలుష్య కారక సురభి కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న అధికారులు స్పందించకపోవడం సరికాదని.. రైతులు, గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. పచ్చని పంట పొలాల్లో కంపనీ పేరుతో చిచ్చు పెట్టడం అన్యాయమన్నారు. కంపెనీ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా కంపెనీని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.ప్రజల ఆరోగ్యాలతో సంబంధం లేకుండా అధికారులు చీకటి ఒప్పందాలతో అనుమతులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. వెంట నే ఆయా అనుమతులను పున:పరిశీలించి సురభి కెమికల్ కంపెనీ నిర్మాణాన్ని నిలివేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## అగ్నికి ఆహుతైన జవాన్లకు కొవ్వొత్తులతో నివాళ్ళు



నవతెలంగాణ-ఝరాసంగం

జమ్మూకాశ్మీర్ పూంచ్‌లో టక్కులో ఉన్న జవానులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగ మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ వైదిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దత్తగిరి ఆశ్రమం నుండి గ్రామంలోని బసవేశ్వర విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, జై కిసాన్, జై జవాన్, వీర జవాన్ అమర్ రహే అనే నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం వీర మరణం పొందిన జవాన్లకు కొవ్వత్తులతో నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, నందిని మాత, వైదిక పాఠశాల ఉపాధ్యాయులు శివ శంకర్ స్వామి, గ్రామస్తులు హరీష్ పాటిల్, కోట వెంకన్న, చెన్నప్ప పటేల్, కోట దిగంబర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## రెండ్రోజుల పాటు బసవ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-జహీరాబాద్

బసవ జయంతి సందర్భంగా రెండు రోజులపాటు ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు లింగాయత్ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రాజు షెట్కార్, ఆర్ సుభాష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... లింగాయత ధర్మ సంస్థాపకుడు అయిన విశ్వగ ురు బసవేశ్వరుడి890 వ జయంతి ఉత్సవాలను రెండ్రోజుల పాటు అత్యంత వైభవంగా జరపడానికి సమాజం పెద్దలు నిశ్చయించారన్నారు. నేడు(శనివారం) మహాత్మ బసవేశ్వర మందిరం ఆవరణలో రాత్రి గంటే 07-30 నింటే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం అవుతాయన్నారు. హైదరాబాద్ కళాకారులతో మిమిక్రీ, మెజీషియన్‌తోపాటు స్థానిక కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటా యన్నారు. రేపు బసవ జయంతి పర్వదినాన్ని పురస్కరి ంచుకుని ఉదయం 08-00 గంటలకు స్థానిక బసవేశ్వర మందిరం ఆవరణలో జరిగే సామూహిక ప్రార్థనలో లింగా యతులందరూ తెల్ల వస్త్రములు ధరించి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 6 గంటలకు జరిగే విశ్వగురు బసవేశ్వరుడి భావ చిత్ర శోభా యాత్రలో కుట ుంబ సమేతంగా పాల్గొని విశ్వగురు బసవేశ్వరుల వారి కృప కు పాత్రులు కావాలని కోరారు. లింగాయత్ సమాజం వ్యాపారస్థులు బసవ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తమ తమ వ్యాపార సంస్థలను విద్యుత్ దీపాలతో అలం కరిం చ్చుటకు నిర్ణయించారన్నారు. జహీరాబాద్ పట్టణ ంలోని సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## క్విజర్ యాపై ఇఫ్తార్ విందుకు భారీగా తరలివచ్చిన ముస్లింలు



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని షేకాపూర్‌కి చెందిన బీఆర్ఎస్ నాయకులు క్వైజర్ యాఫై శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని భాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు నియోజకవర్గంలోని ముస్లింలు పెద్ద ఎత్తున వెలాధిగా తరలివచ్చారు. ఇఫ్తార్ విందుకు ముస్లిం మత పెద్దలు, జమైతే ఇస్లామిక్ హింద్ ఇన్చార్జి నాజిం గోరి రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు వారిగా తరలివచ్చారు. ఈ ఇఫ్తార్ విందు కొరకు గత వారం రోజులుగా ఖీ జర్ యాఫెయి అండ్ అతర్ బృందం పెద్ద ఎత్తున ప్రచార నిర్వహించారు. ఇందుకు సంబంధించి పట్టణంలో భారీ ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖిజర్ యాఫైను ముస్లిం పెద్దలు నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గీతంను సందర్శించిన అరిజోనా స్టేట్ యూనివర్సిటీ బృందం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇద్దరు సభ్యులతో కూడిన అమెరికాలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ (ఏఎసియూ) ప్రతినిధి బృందం శుక్రవారం హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఈ ద్విసభ్య ప్రతినిధి బృందంలో ఏఎసీయూలోని డబ్ల్యూపీ కారీ స్కూల్ ఆఫ్ బిజినెస్ క్లినికల్ అసోసియేట్ ప్రొఫెసర్ బ్రెట్ డ్వార్జే, అంతర్జాతీయ విద్యార్థులు, స్కాలర్ల కేంద్రం అసోసియేట్ వెస్ట్ ప్రెసిడెంట్ హెూలీ సింగ్ ఉన్నారు. ఈ ఇరువురు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, మేనేజ్మెంట్‌లోని వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు.పరస్పరం సహాయ సహకారాలు అందించుకోగల ప్రాంతాలు, ముఖ్యంగా శిక్షణ, పరిశోధనా సహకారం, గీతం విద్యార్థులకు ఫీజులో మినహాయింపు వంటి అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఆ తరువాత అరిజోనా బృందం గీతం విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో, డాక్టర్ బ్రెట్ డ్వార్జే 'బిజినెస్ అనలిటిక్స్ అండ్ ద రోల్ ఆఫ్ ది డెసిషన్ సైన్ సిస్టు అనే అంశంపై ప్రసంగించారు. విద్యార్థులు కేవలం డేటా సైంటిస్టులుగా మాత్రమే కాకుండా కార్యనిర్వాహక శాస్త్రవేత్తలు (డెసిషన్ సైంటిస్ట్)గా ఎదగాలని ఆయన అభిలషించారు. డబ్ల్యూపీ కేరీ స్కూల్ గురించి, అది నిర్వహిస్తున్న కోర్సులు వివరాలను ఆయన తెలియజేశారు. గీతం విద్యార్థులు లేవనెత్తిన ప్రశ్నలకు బదులిస్తూ, తమ బీ-స్కూల్లో ప్రవేశం పొందడానికి ఎటు వంటి పని అనుభవం అవసరం లేదని, 15 ఏళ్ల భారత్‌లో విద్యాభ్యాసం చేసిన ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాల విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఆవిష్కరణల్లో ఏఎస్యూ అమెరికాలోనే తొలి స్థానంలో నిలిచిందని, సప్లయ్ చెన్ విభాగం ద్వితీయ స్థానం సాధించినట్టు డాక్టర్ బ్రెట్ సగర్వంగా ప్రకటించారు.అరిజోనా స్టేట్ వర్సిటీలో ప్రస్తుతం దాదాపు 12 వేల మంది అంతర్జాతీయ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అందులో దాదాపు 6,600 మంది భారతీయులని హెూలీ సింగ్ వివరించారు. భారతీయ విద్యార్థులలో రెండు వేల మంది సీఎస్‌ఈ, వెయ్యేసి మంది సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఐటీలను అభ్యసిస్తున్నట్టు తెలిపారు. దాదాపు 1300 మంది భారతీయ యూజీ విద్యార్థులలో 95 శాతం మంది సీఎస్సీ చదువుతున్నారన్నారు. ఈ సమావేశంలో గీతం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ఈద్గాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని సోలక్పల్లి, జిన్నారం గ్రామాల్లో శుక్రవారం 7 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన ఈద్గాలను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు .పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఎంతో ప్రత్యేకమైన వని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నేత జిన్నారం వెంకటేశం గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మే నెలలో ఐటీ టవర్ ప్రారంభోత్సవం జరగాలి



నవతెలంగాణ-కొండపాక

కలెక్టరేట్ సమిపంలో నిర్మిస్తున్న ఐటి టవర్ పనులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ శుక్రవారం పరిశీలించారు. మే నెల రెండో వారంలోపు ఐటి టవర్ ప్రారంభోత్సవం ఎట్టి పరిస్థితుల్లో జరిగేలా పనులు చేపటాలని నిర్మాణ ఏజెన్సీలను ఆదేశించారు. ఐటి టవర్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ మాధవి, ఏజెన్సీ రవికిరణ్ ఇంకా మిగిలి ఉన్న పనుల గుర్చి కలెక్టర్ కి వివరించారు. చిన్న చిన్న పనులకు సైతం చాలా సమయం తిసుకుంటున్నారని.. పనుల్లో వేగం పెంచాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సివిల్ పనులు దాదాపు పూర్తి కావోచ్చాయని ఆర్ ఎస్ కన్సల్టెన్సీ బాపినీడు కలెక్టర్‌కి తెలిపారు. అందరూ అధికారులు సమన్వయంతో మే రెండవ వారంలోపు అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం నికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ ప్రక్కన నిర్మిస్తున్న ఈవీఎం గోదాంలో అధనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా ఈవీఎం గోదాం నుండి రాజీవ్ రహదారికి మద్యన నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలి ంచారు. ఆర్అండ్‌బి ఈఈ సుదర్శన్ రెడ్డికి పనుల్లో నాణ్య మైన పద్ధతిలో జరగాలని సూచించారు. కల్వర్టు పనులను గమనించారు. పాత గోదాం పైన నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. గోదాం చుట్టూ కలియ తిరిగారు. గదుల్లో ఎలక్షన్ శాఖ గైడ్లేన్స్ ప్రకారమే నిర్మాణం జరగాలి. అదనపు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట టీఎస్ఈడబ్లుఐడిసి, ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు, డీడబ్ల్యూవో అదికారులు ఉన్నారు.

## ప్రజాస్వామ్య విలువలు పాతరేస్తున్నారు

- బీజేపీ ప్రభుత్వంపై సీపీఐ జాతీయ నేత చాడ వెంకట రెడ్డి ధ్వజం




నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజాస్వామ్యమంటే ప్రతిపక్షం, పాలకపక్షమని.. కానీ ప్రధాని మోడీ మాత్రం ప్రతిపక్షం లేని పాలనను కోరుకుంటున్నాడని.. బీజేపీ ప్రభుత్వ పరిపాలనలో ప్రజాస్వామ్య విలువలు పాతరేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి ధ్వజమెత్తారు. పార్టీ అద్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర బృందం మండల కేంద్రానికి శుక్రవారం చేరు కుంది. పార్టీ మండల నాయకులు యాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు. యాత్ర బృందం సభ్యులు స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసన్నుల్లో, పెట్టుబడిదారులు చేతుల్లో పరిపాలన సాగిస్తోం దన్నారు. మోడీవన్ని అబద్ధాల మాటలేనని.. ప్రభుత్వ రంగ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తూ 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామి ఎమైందో ప్రజలు ఆలోచనయాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలను వేళకట్టే పరిస్థితి వచ్చిందన్నారు.రానున్న ఎన్నికల్లో బీజేపీ మతోన్మాదంతో ప్రజల ఓట్లను దండుకునేందుకు శ్రీకారం చుట్టిందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోకపోతే ప్రజలే ఉండరన్నారు. పౌర హక్కులపై దాడి చేస్తోంది మోడీ ప్రభుత్వమేనని రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తమ ఓట్లతో గద్దెదించి దేశాన్ని రక్షించుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే నిరుపేద ప్రజలకు నీడనిచ్చాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ ఇండ్లు అందని ద్రాక్షల మారయన్నారు. గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు రూ.5 లక్షలు కేటాయించి, నిరుద్యోగ భృతి హామి అమలు చేయాలని సీపీఐ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల భూ సమస్యలను రక్షించేల దరణి పోర్టల్లోని లోసుగులను సవరించాలని సీఎం కేసీఆర్‌కు సూచి ంచారు. కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తున్నారని ఎర్రజెండా పార్టీలను ప్రజలు ఆదరించాలని సూచించారు. కరీంనగర్,సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకట స్వామి,మంద పవన్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్రాధ్యక్షుడు మణికంత రెడ్డి,రాష్ట్ర మహిళ నాయకురాలు పద్మక్క, మల్లక్క, లక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకట రెడ్డి, మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్, నాయకులు మహెం దర్, మధు, ధర్మారెడ్డి, శ్రావణ్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణీలో రైతుల పేర్లు నమోదు చేయాలి

- నూతన పాస్ పుస్తకాలు ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్



నవతెలంగాణ-కొండాపూర్

గతంలో పేదలకు ప్రభుత్వమిచ్చిన భూములను నేడు ధరణీలో ఆన్‌లైన్ నుంచి రైతుల పేర్లే లేకుండా తొలగించడం సరికాదని.. ఆ రైతులందరి పేర్లను తిరిగి ధరణీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారికి పట్టా పాసు బుక్కులు కూడా అందజేయాలన్నారు. మండల పరిధిలోని మహ్మదాపూర్ గల బాధిత రైతులు భూములను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మహ్మదాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 22లో 188 మందికి గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 32 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అంతేకాకుండా వారికి పట్టా సర్టిఫికేట్, పాసు బుక్కులు కూడా ఇచ్చారన్నారు. దీంతో గత 12 ఏండ్లుగా వారు ఆ భూములనే సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే ప్రస్తుతం ధరణిలో నుంచి ఆ రైతుల పేర్లు తొలగించారన్నారు. దీంతో రైతుబంధు, రైతుబీమా లాంటి ఇతర ప్రభుత్వ సబ్సిడీలు వారికి అందట్లేదన్నారు. కాబట్టి కబ్జాలో ఉన్న వారిని అధికారులు పరిశీలించి వెంటనే ఆన్లైన్లో, ధరణిలపేర్లు నమోదు చేయాలన్నారు. అలాగే వారికి కొత్త పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. లేనియెడల రైతులకు మద్దతుగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, ఉపాధ్యక్షులు బి.యాదవ రెడ్డి, అమృతమ్మ సుశీల, చంద్రమ్మ ,మానెమ్మ యాదయ్య, రాములు, కమలమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూలే-అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో ఈనెల 26న జరిగే మహనీయుల పూలే-అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరుతూ సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సామజిక ప్రజా సంఘాల నాయకులు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, దళిత బహుజన సామాజిక సంఘాల నాయకులు అనంతయ్య, బీరయ్య యాదవ్, జైపాల్ నాయక్, అడ్వకేట్ రామారావు, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు, ఎస్సీ ఎస్టీ మానీ టరింగ్ కమిటీ సభ్యులు ఇమ్మయ్య, దుర్గ ప్రసాద్, జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగ భూషణం, డీబీఎఫ్ రాష్ట్ర నాయకురాలు లక్ష్మిలు మాట్లాడుతూ.. మనువాదన్ని ప్రతిగాటిద్దాం -రాజంగాన్ని రక్షించుకుందామని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మూడు వేల సంవత్సరాల క్రితం నాటి మనువాద సిద్ధాంతాన్ని తీసుకువస్తున్నదని విమర్శించారు. బిజెపి భారత రాజ్యాంగాన్ని క్రమేణ రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నదన్నారు. ఈ కుట్రలను సాగనివ్వమని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌకిక వాదాన్ని సామాజిక న్యాయాన్ని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు. 26న జరిగే పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని ఐబి నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నీలి దండు కవాతు నిర్వహిస్తున్నామని అన్నారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. కాశిం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఉద్యమ గాయకురాలు స్వర్ణక్క బహుజన వాగ్గేయ కారులు మచ్చ దేవేందర్, డిక్కీ సౌత్ ఇండియా ఉపాధ్యక్షులు చంటి రాహుల్ కిరణ్‌లు వస్తున్నారన్నారు. ఆటాపాట మాట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. జిల్లాలోని మేధావులు సామాజికవేత్తలు దళిత గిరిజన బీసీ మైనార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజాసంఘాల నాయకులు అశోక్, సాయిలు, నర్సింలు, కృష్ణ, దుర్గేష్, నాగరాజ్, బస్వరాజ్, ఆశన్న గౌడ్, జంగన్న గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పవన్, అనిల్, రాములు, మొగులయ్య, ఆనంద్, శివకుమార్, ప్రవీణ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్స్ పంపిణీ



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కిడ్స్‌ను మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్ అందించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతస్తుల పండగలకు కానుకలను పంపిణీ చేస్తుందన్నారు. అందులో భాగంగా రంజాన్ పండగను పురస్కరించుకొని గ్రామంలోని 50 మంది పేద కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు మియా, ఖయ్యూం, అఫ్రోజ్, వహీద్, ఖైరత్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సదాశివపేట

జన హృదయ నేత, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతాప్రభాకర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన స్వగృహంలో పురపాలక సంఘం కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనం గా జరిపారు. ఆయనతో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచారు. అలాగే 23వ వార్డులో కంది ఇంద్రమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచారు. అనంతరం అంగన్వాడి చిన్నారులకు పలకలు, బలపాల పంపిణీ చేశారు. రాగి ఆకుపై చింత ప్రభా కర్ చిత్రం వేసిన ప్రభాకర్‌ను బహుకరించారు. అదేవిధంగా పలు వార్డుల్లో పార్టీ శ్రేణులు, కౌన్సిల్ సభ్యులు పలు కట్ చేయించి సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతా గోపాల్ కౌన్సిలర్లు విశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం, కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, శివకుమార్, రవికుమార్, చౌదరి ప్రకాష్, శ్రీనివాస్, శివ, మోబిన్, సత్యం, నస్రిన్, సమ్మి, జున్ను, యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్ కుమార్, ఎస్సీ సెల్ నర్సింలు, కిరణ్, శ్రీధర్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.



# నవతెలంగాణ సంగారెడ్డి

శనివారం 22 ఏప్రిల్ 2023

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో ప్రగతి నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. 23వ వార్డులో రూ.21.30 లక్షలతో సీసీరోడ్డు, సీసీడ్రెన్ పనులకు చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 16వ వార్డు లో తొమ్మిది లక్షలతో నిర్మించిన శాలివాహన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. 21 వార్డులో 29.50 లక్షలతో సీసీ రోడ్డు, సిసి డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఏడో వార్డులో రూ.11.90 లక్షలతో సీసీరోడ్డు శంకుస్థాపన చేశారు. 16వ వార్డులో మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎస్ కృష్ణారెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, ఇంద్ర మోహన్ గౌడ్, వడ్ల మహేశ్వరి వీరేశం, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, నల్ల శివలక్ష్మి సత్యం గౌడ్, పట్టణ యూత్ ప్రెసిడెంట్ బిట్ల ప్రేమ్ కుమార్, పలువురు బిఆర్ఎస్ నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రేపు(ఆదివారం) జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మహాత్మా బసవేశ్వర జయంతిని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల బసవేశ్వర విగ్రహానికి రేపు ఉదయం 10:00 గంటలకు పుష్పమాలంకరణ చేస్తారని, అనంతర సమీకృత కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తారరు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధి కారులు, వివిధ సంఘాల నాయకులు హాజరవుతారన్నారు. కాబట్టి వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు, అధికారులు ,ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.


## నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముస్లిం సోదరీసోదరులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు అత్యంత కఠినమైన నియమా లతో నిత్యం దేవుడుని స్మరిస్తూ నిర్వహించుకునే అతి గొప్ప పండుగ రంజాన్ పండుగన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. రంజాన్ పండుగను ప్రతీ ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలన్న సమున్నత లక్ష్యంతో ప్రతి ఏటా రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్నారన్నారు.

## కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-రాయికోడ్

మండలానికి చెందిన 146 మంది లబ్దిదారులకు ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా శుక్రవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ముస్లింలకు రంజాన్ కానుకగా బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, ఎంపీపీ మమత, పార్టీ అధ్య క్షుడు బస్వరాజ్ పాటిల్, ఆత్మకమిటీ చైర్మన్ చేవెళ్ల విట్ఠల్, వరం ఉపాధ్యక్షుడు తుకరం, పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లూర్ శంకర్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి,సంగమేశ్ పాటిల్, సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పీఎంఆర్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

రంజాన్ పండుగ సందర్భంగా పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పులిమామిడి రాజన్న చేతుల మీదుగా సదాశివపేట పట్టణంలో దాదాపు 500 మంది నిరుపేద మైనార్టీ సోదరులకు శుక్రవారం రంజాన్ కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సదాశివపేట మైనారిటీ సోదరులు మాట్లాడుతూ.. పులిమామిడి రాజన్న చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పగా ఉన్నాయన్నారు. కుల, మత వర్ణ విభేదాలు లేకుండా సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్ప టివరకు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఇఫ్తార్ విందులు కూడా ఏర్పాటు చేశారన్నారు. రాజన్నకు రాజకీయపరంగా ఎటువంటి అవకాశం వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ మైనారిటీ సెల్ పీఎంఆర్ యువసేన అధ్యక్షులు సికిందర్ భాయ్, అజీమ్ మిగతా మైనారిటీ నాయకులు, పీఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం పంతులలుకు జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాంపల్లి గంగారం పంతులు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కల్హేర్ జడ్పీటీసీ నరసింహారెడ్డి శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి గంగారం పంతులును పరామర్శించారు. అనారోగ్యాన్ని గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ యాకోబ్ మైనార్టీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి ఇస్మాయిల్ పటేల్, కల్హేర్ సర్పంచ్ లక్ష్మి బాలయ్య, అన్నారావు పంతులు నీరుడి ఇమ్మయ్య, ప్రవీణ్,కుమ్మరి లక్ష్మయ్య ముప్పిడి సాయిలు తదితరులు పాల్గొన్నారు.


## రేపే గురుకుల ఐదో తరగతి ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ-మునిపల్లి

గురుకులాల్లో ఐదో తరగతిలో అడ్మిషన్స్ కోసం రేపు(ఆదివారం) మండ లంలోని బుదేరా డిగ్రీ మహిళా కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు కళా శాల ప్రిన్సిపాల్ ఆరిఫా తెహసీన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్ టికెట్‌తో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్ను తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. www.tswreis.ac.in మరియు www.tgtwgurukulam.telangana.gov.in అనే వెబ్‌సైట్‌ల ద్వారా హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని పరీక్ష కేంద్రానికి రావాలని అభ్యర్థులకు సూచించారు. బుదేరాలో నేషనల్ హైవేకు సమీపన పోలీస్ స్టేషన్ వెనకాల ఈ పరీక్షా కేంద్రం ఉంటుందని గమనించాలన్నారు.

## పంటలపైన ఉదజని సూచిక ప్రభావం



నవతెలంగాణ-జహీరాబాద్

పంటలపై ఉదజని సూచి ప్రవాహాన్ని నివారించేందుకు కొన్ని సూచనలు పాటించాలని కెవికె శాస్త్రవేత్త ఈ స్వామి అన్నారు. శుక్రవారం న్యాల్కల్ మండలం వడ్డీ మరియు శంషాల్లాపూర్ గ్రామ మహిళా రైతులకు భూసారా పరీక్షల పైన డీడీస్‌కెవికె భూసారా పరీక్ష నిపుణులు ఈ. స్వామి అవగహన కల్పించారు. ఈ సందర్భంఆ స్వామి మాట్లాడుతూ.. విపరీతమైన రసాయన ఎరువులు వేయడంతో పంటలపైన ఉదజని సూచిక ప్రభావం చూపుతున్నదన్నారు. దీంతో ఎన్ని ఎరువులు వేసిన భూమి తీసుకునే స్థితిలో లేక పంటలు సరిగ్గ పండక దిగుబడి తగ్గుతుందన్నారు. కాబట్టి ప్రతీ ఒక్క రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం పచ్చి రొట్టె ఎరువులు, పచ్చి ఆకు ఎరువుల ఉపయోగాలు ఎప్పుడు వేసుకోవాలనే విషయాల గురించి బి.శ్రీకాంత్ ఫామ్ మేనేజర్ వివరించారు. డీడీఎస్ సూపర్‌వైజర్ వినయ్ సంఘం చేయటం వలన ఉపయోగాలు, చిరుధన్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మణ్ మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని కల్‌బేమల్‌లో బీఆర్ఎస మండల వైస్ ప్రెసిడెంట్, సర్పంచ్ మహిపాల్ అధ్యక్షతన గ్రామ సమస్యలపై శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలపై చర్చించారు. గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని, సీసీరోడ్లు డ్రైనేజీ కాలువలు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి హామీ బిల్లులు చెల్లించడం లేదని వాపోయారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో తన వంతు కృషి చేస్తానన్నారు. పంచాయతీ సెక్రెటరీ నర్సింలు, ఉప సర్పంచ్ అశోక్ పాటిల్, వార్డ్ మెంబర్లు సమదానమ్మ, ప్రమీలమ్మ, ముబీన్ గ్రామస్తులు ఉన్నారు.

# ఐదోరోజు చెవులో పువ్వుతో నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని ఐకేపీ వీవోఏ సమ్మెలో చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే వారిని సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సమ్మె ఉధృతం చేసామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరేశం, అనిత, భాగ్యలక్ష్మి, యమునా, అశోక్, జాఫర్, కాంతమ్మ సుమలత, స్వప్న, ఉమారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న వీవోఏల నిరసన**

**తమను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు పలు డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజులుగా వీవోఏలు సమ్మె చేస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా ఐదోరోజైన శుక్రవారం పలుచోట్ల చెవిలో పువ్వుతో నిరసన తెలిపారు. తమ డిమాండ్‌లు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించబోయేది లేదని స్పష్టం చేశారు.**

వ్యాప్తంగా 18,600 మంది వీవోఏ లు రాష్ట్రవ్యా ప్తంగా ఐదు రోజుల నుంచి దీక్ష చేస్తున్నా ఏ ఒక్క ప్రజా నాయకుడికి కూడా కనికరం రావడం లేదా.. వారి సమస్యలు వినపడడం లేదా కనపడడం లేదా అని మండిపడ్డారు. వారి సమస్యల పైన, డిమాండ్ల పైన నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో వీవోఏలతో కలిసి తెలంగాణ అసెంబ్లీని ముట్టడ ిస్తామని హెచ్చరించారు. మండల ఐ.కె.పి అధ్యక్షులు సుధాకర్, అధిక సంఖ్యలో వీవోఏలు పాల్గొన్నారు.

**కల్హేర్ :** ఐకేపీ వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి.. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ సహాయ జిల్లా కార్యదర్శి చిరంజీవి, బీజేపీ అధికార ప్రతినిధి సంగప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిర్గాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఐకేపీ వీవోఏలో చేస్తున్న నిరవధిక సమ్మెలో వారు పాల్గొని వేర్వేరుగా పాల్గొని మద్దతు తెలిపారు. అలాగే కల్హేర్ మండల కేంద్రంలో జరిగిన సమ్మెలో సంగప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ.. వీవో ఏలకు తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందన్నారు. వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి.. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పది లక్షల రూపాయలు సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిర్గాపూర్‌లో మండల వీఓఏల అధ్య క్షుడు అంజయ్య, కార్యదర్శి సావిత్రి, కోశాధికారి నవీన్, అశోక్, నాగయ్య స్వామి, కల్హేర్‌లో వీవోఏలు శ్రీనివాస్, నాగరాజు, వీరేందర్, అపర్ణ, రుక్మి ణి, బాలమణి,శంకర్ సింగ్,జబ్బర్, లింగం, కిషన్, మారుతి,వాసు దేవ్, శివరాం, బాలయ్య, షేర్ అలి, బీజేపీ నాయకులు సాయిరాం, సంజీవ్ పాటిల్, అనిల్ రెడ్డి, మాణిక్యం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేట :** మండలంలో చేస్తున్న వీవోఏల నిరసన దీక్షకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ శుక్రవారం మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాటాడుతూ.. గత 20 ఏండ్లుగా డ్వాక్రా గ్రూపు వాళ్లకు మా[...] తమే కాకుండా ప్రభుత్వం ఏ పని చెప్పినా వీవోఏలు చేస్తున్నారన్నారు. వారితో వెట్టి చాకిరి చేయిస్తూ నెలకు సుమారు రూ.3000 మాత్రమే ఇవ్వడం సరికాదన్నారు. నేడు రాష్ట్ర

**జోగిపేట :** స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీవోఏలు చెవిలో పువ్వు పెట్టుకొని సమ్మెలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, అందోల్ మండల అధ్యక్షులు మల్లయ్య, విజయ, ఆంజనేయులు, వాసవి, లాయక్, అశోక్, కవిత, భాగయ్య, మానస, చంద్రిక, అనిత, వీరమని, పోచయ్య, సంజీవులు, సునిత, స్వప్న, లక్ష్మి సువర్ణ, సుప్రియ హర్ష, రేణుక తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ :** తహసీల్దార్ కార్యాలయం వద్ద ఐదో రోజు సమ్మెలో భాగంగా చెవిలో పువ్వు పెట్టుకుని వీవోఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు మాట్లాడుతూ.. వీవోఏలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ చాలీచాలని వేతనాలలు ఇస్తున్నాయని మండిపడ్డారు. వారిని వెంటనే సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. లేనిపక్షంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని.. ఈ పోరాటం రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఐకేపీ వీవోఏల మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, మండల అధ్యక్షులు సంజీవులు, సహాయ కార్యదర్శి ప్రవీణ్, మధుకర్,లక్ష్మి,చందన,లక్ష్మి, సంగీత, తదితరులు ఉన్నారు.

**గుమ్మడిదల :** సమ్మెలో భాగంగా ఐదో రోజు వీవోఏలు చెవిలో పుట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏల సంఘం అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ.. గత కొన్ని ఏండ్ల నుండి వెట్టిచాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. తమ డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ :** మండలంలో ఐకేపీ వీఓఏల చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. కాగా ఈ సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి.. రూ.26 వేల వేతనమివ్వాలన్నారు. రూ.10లక్షల సాధారణ బీమా సౌకర్యం కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమ్మెలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, మెటల్ కుంట తిరుపతిరెడ్డి, వీఓఏల కార్యదర్శి నాగేందర్.నాగరాణి.శర్దప్ప, నర్సింహారెడ్డి, మారుతి, అలివేణి, మల్లేష్, రజిని కాంత్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి



జోగిపేట



కొండాపూర్



సదాశివపేట



గుమ్మడిదల



కల్హేర్



కల్హేర్



న్యాల్‌కల్

## త్వరలో తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్‌లకు రక్షిత మంచినీరు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.25 కోట్ల అంచనా వ్యయంతో 22 కిలోమీటర్ల మేర పైపులైను నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-రామచంద్రాపురం

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్ వార్డుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.25 కోట్ల అంచనా వ్యయంతో 22 కిలోమీటర్ల మేర నూతన పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్టు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏలియన్స్ అపార్ట్మెంట్ సమీపంలో పైపులైను నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెల్లాపూర్ ఉస్మాన్ నగర్ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం రూ.30 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఐదు కోట్లతో 40 లక్షల లీటర్ల సంపు, 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభించినట్టు చెప్పారు. త్వరితగతిన పైపులైను నిర్మాణ పనులు చేపట్టి.. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. రిజర్వాయర్ మరియు పైపులైన్ నిర్మాణం పూర్తయితే సుమారు 1,27,000 మందికి మంచినీరు అందించడం సాధ్యమవుతుందన్నారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామన్నారు. అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ను ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, హెచ్ఎండబ్లుఎస్ జీఎం నారాయణ, డీజీఎం చంద్రశేకర్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు , వివిధ కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో కూలీల సంఖ్యను పెంచాలి

- హరితహారంలో 25 లక్షల మొక్కలు పెట్టడానికి స్థలాలను గుర్తించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఈ సంవత్సరం హరితహారంలో 25 లక్షల మొక్కలు పెట్టడానికి స్థలాలను గుర్తించాలని, ఈ నెలాఖరులోగా అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ శరత్ వివిధ అభివృద్ధి పనుల పురోగతి, హరితహారం, నర్సరీలు, లేబర్ మొబలైజేషన్, ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, సిఎంఆర్ రైస్ డెలివరీ, తదితర అంశాల పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కూలీల సంఖ్యను మరింత పెంచాలని, యాక్టివ్ లేబర్లో కనీసం 60 శాతం పైగా ఉండాలని తెలిపారు. ఈనెల 20 నాటికి 24 మండలాల్లోని 639 గ్రామపంచాయతీలలో 92,264 మంది కూలీలు పనిచేస్తున్నారని, ప్రతి గ్రామ పంచాయతీకి సరాసరిగా 144 మంది కూలీలు పనిచేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఈ సంవత్సరం హరితహారంలో భాగంగా 25 లక్షల మొక్కలు పెట్టడానికి అన్ని ఏర్పాట్లతో పూర్తి సంసిద్ధతతో ఉండాలన్నారు. నర్సరీలలో మొక్కల జర్మినేషన్ బాగుండాలని, అట్టి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మన ఊరు మనబడి పనులు పూర్తయిన వెంట వెంటనే రికార్డ్ చేయాలన్నారు. పూర్తయిన పనులన్నింటికీ ఈనెల 29 లోగా రికార్డ్ చేసి, ఎఫ్‌టిఓలను జనరేట్ చేయాలని ఆయా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఎస్‌డిఎఫ్‌లో చేపట్టిన పనులు, బి టి రెన్యువల్ పనుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. సీఎంఆర్ రైస్ డెలివరీ వంద శాతం పూర్తి కావాలని డిఎస్‌ఓకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పిసిఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీఎస్‌ఓ వనజాత, డీసీఓ ప్రసాద్, సివిల్ సప్లైస్ డిఎం సుగుణ భాయ్, డిపిఓ సురేష్ మోహన్, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, ఇంజనీరింగ్ శాఖల ఈ ఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

## సురభి కెమికల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలి



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని వడ్డేపల్లి శివారులో గల రసాయన పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా వడ్డేపల్లి, కోనంపేట, సాధునగర్, ఎల్లమ్మ గూడ గ్రామాల రైతులు చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము పరిశ్రమలకు వ్యతిరేకం కాదని.. కానీ ప్రజల ప్రాణాలతో చెలిగాటమాడే కెమికల్ పరిశ్రమలకే వ్యతిరేకమన్నారు. ఈ గ్రామాల్లో పచ్చటి పొలాలతో కలకల్లాడే వాతావరణం ఉందని రసాయన కాలుష్యం వదలడం వలన రైతుల పంటలు భూగర్భ జలాలు చెరువులు, కాలుష్యపు వాయువుతో ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు గత 15 రోజుల నుండి పోరాటం చేస్తున్న జిల్లా యంత్రాంగం రైతుల పోరాటాన్ని దృష్టిలో పెట్టుకొని సురాభి రసాయన పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ పొలాలకు, ప్రాణాలకు ముప్పు వచ్చే ఇలాంటి రసాయన పరిశ్రమ వల్ల మాకు భవిష్యత్తులో తాగునీరు దొరికే పరిస్థితి ఉండదని పంటలు పండించే పరిస్థితి ఉండదని రైతులు ఆవేదన చెందుతున్నారని, దేశానికే అన్నం పెడుతున్న రైతులకు ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పరిశ్రమ నిర్మాణ పనులు వెంటనే నిలిపి వేయాలని.. రైతుల పోరాటానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావు, హనుమంతరావు, వెంకట్రావు, సంజీవరావు, గ్రామ సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, పార్టీ నాయకులు శేఖర్, మహేందర్, పెంటయ్య ఆయా గ్రామాల సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ హటావో-దేశ్‌కి బచావో





నవతెలంగాణ-సదాశివపేట

'బీజేపీ హటావో-దేశ్ కో బచావో' అనే నినాదంతో సీపీఐ కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సదాశివపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రహెమన్, పట్టణ కార్యదర్శి పి. వినోద మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ గద్దెనెక్కిన తర్వాత ఇతర మైనార్టీ వర్గాల పై దాడులు పెరిగాయన్నారు. లాభాల బాటలో నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థల్ని కారుచౌకాగా అంబానీ, అదానికి కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. మోడీ హయాంలో విపక్షాలకు ప్రజాస్వామ్యం లేదని.. పార్లమెంట్లో ఎవరైనా గట్టిగా మాట్లాడితే.. సీబీఐ, ఈడి దాడులతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ప్రస్తుతం నిత్యవసర ధరలు ఆకాశన్నంటుతున్నాయి, నిరుద్యోగం పెరిగిపోయింది, దేశం తిరోగమనం వైపు సాగుతున్నదని విమర్శించారు. బీజేపీ చేస్తున్న కుల, మత రాజకీయాలు దేశానికే ప్రమాదమని.. అందుకే 'బీజేపీ హటావో-దేశ్‌కు బచావో' అనే నినాదంతో తమ పార్టీ ముందుకు సాగుతున్నదన్నారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాజుద్దీన్, ముస్తఫా రమేష్, సాదికలి, దత్తు, స్వామి, రాజు, యాకుబ్ అలీ, పూలమ్మ లక్ష్మి అం సూ, బిపాషా రహిమా బేగం, సంధ్య రాధిక పాల్గొన్నారు.

## కట్టేసి ఉన్న లేగ దూడపై చిరుత దాడి



నవతెలంగాణ-కల్హేర్

రైతు పొలం దగ్గర కట్టేసి ఉన్న లేగ దూడపై చిరుతపులి దాడి చేసి చంపి తిన్న ఘటన కల్హేర్ మండలంలోని రాపర్తి గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. రాపర్తి గ్రామానికి చెందిన రైతు ఊరటి సాయిలు తన పొలం వద్ద ప్రతిరోజు లాగానే పశువులను కట్టేసి గురువారం రాత్రి ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లగా లేగ దూడ కనిపించలేదు. లేగ దూడకు కోసం చుట్టు పక్కల పరిసరాలలో వెతక సాగాడు. ఈ క్రమంలో లేగ దూడ తల, దాని కళేబరం కనిపించింది. దీంతో లేగ దూడను పులి దాడి చేసి చంపి తిన్నదని భావించి.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి దన్ సింగ్, అటవీ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్‌లు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పులి పాదాల అచ్చులు చూసి లేగ దూడను పలే చంపి తిన్నట్టు నిర్ధారించారు.ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తామన్నారు. పులి సంచరిస్తున్నందున రాపర్తి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల సమీప గ్రామాల ప్రజలు, పశువుల కాపర్లు, రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పొలాల వద్దకు వెళ్లేటప్పుడు ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్లాలన్నారు. కాగా పాడి పశువులపైన ఆధారడి జీవనం సాగిస్తున్న రైతుకు నష్టపరిహారం అందించాలని సర్పంచ్ ఎం.శ్రవణ్ కుమార్, ఉప సర్పంచ్ అంజయ్య, గ్రామస్తులు అధికారులను కోరారు.

## మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



నవతెలంగాణ-గుమ్మడిదల

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంఎస్ఆర్ యువసేన వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుమ్మడిదల మాజీ ఉప సర్పంచ్ మూడు చింతల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు మాజీ సర్పంచ్ ఇందుల సురేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రంజాన్ తోఫా నిత్యవసర సరుకులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాటాడుతూ.. మైనార్టీ ముస్లింలలో నిరుపేద కుటుంబాలు కూడా ఉన్నాయని గుర్తించి సుమారు 200 కుటుంబాలకు రంజన్ పండుగ తోఫాలను తన యువసేన ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పండుగను ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి,రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి, మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్, నల్లవల్లి ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సద్ది విజయభాస్కర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆకుల ఆంజనేయులు, రమాకాంత్ రెడ్డి, సత్యనారాయణ, ప్రదీప్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ ముస్లిం సోదరులు ఎంఎస్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3

మెదక్
శనివారం 22 ఏప్రిల్ 2023

## గురుకుల విద్యార్థులకు వేసవి శిబిరం



**నవతెలంగాణ-మెదక్ రూరల్**

గురుకుల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. నర్సాపూర్ లోని గురుకుల పాఠశాలలో బాలురకు, చేగుంటలోని గురుకుల క్రీడా పాఠశాలలో మహిళలకు వేసవి శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఇందుకు సంబందించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్ రమేష్, మెదక్ రీజన్ రీజనల్ కో ఆర్డినేటర్ సంపత్‌తో కలిసి ఆవిష్కరించారు. నర్సాపూర్ గురుకుల పాఠశాలలో శాస్త్రీయ నృత్యం, లైఫ్ స్కిల్స్, ఫన్ సైన్స్ ఇన్నోవేషన్స్, క్రీడలకు సంబంధించి సాఫ్ట్ బాల్‌లో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. అదేవిధంగా చేగుంట శిబిరంలో ప్రత్యేక కోచ్ ఆధ్వర్యంలో బాస్కెట్ బాల్‌లో శిక్షణ ఇవ్వనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, విజయ, చార్లెస్, వెంకటేశం కోచ్ తదితరులు పాల్గొన్నారు

## సక్రమంగా పనిచేయకుంటే చర్యలు తప్పవు



- అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్

**నవతెలంగాణ-కౌడిపల్లి:** మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో సక్రమంగా పనిచేయని అధికారులపై చర్యలు తప్పవని అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు శుక్రవారం హెచ్చరించారు. ప్రతి గ్రామంలోని ఇరిగేషన్ కుంటలు, చెరువుల్లో హరితహారం మాదిరిగా ఈత, తుమ్మ చెట్లు నాటాలన్నారు. కుంట కట్టలపై తుమ్మ, చెరువు శిఖాల్లో ఈత చెట్లు నాటాలన్నారు. మండలంలోని అన్ని చెరువు కుంటలను గుర్తించి వెంటనే మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలస్యం చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడ కూడా చెరువు కుంటలు వదిలేయకుండా అందుబాటులో ఉన్న వాటన్నింటినీ గుర్తించి ఎన్ని మొక్కలు నాటాలో టార్గెట్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. సుమారు మండల వ్యాప్తంగా 20 వేల చెట్లు నాటేలా చూడాలన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ ఆకస్మికంగా వెల్మకన్నలోని ప్లాంటేషన్ చేరుకొని కనికల చెరువు, మదన కుంటలను పరిశీలించారు. అన్ని చెరువు కుంటల లిస్ట్ ఇవ్వాలన్నారు. ఆమె వెంట ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగన్నాథం, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో పుణ్యాదాస్ సిబ్బంది పాల్గొన్నారు

# తుట్టెలు పట్టిన బియ్యం సరఫరా

- మా ఆకలి తీరడం ఎలా?



**నవతెలంగాణ-నార్సింగి**

పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న ఆహార భద్రతా పథకం అభాసుపాలౌతుంది. ఈ పథకం అమలులో అధికారుల నిర్లక్ష్యం కొట్టోస్తున్నట్టు కనబడుతుంది. పేరుకు మాత్రమే ఆహార భద్రతా పథకం, కానీ సరఫరా చేస్తున్నది మాత్రం ముక్కిన, పురుగులు పట్టిన, తుట్టలు కట్టిన బియ్యం. దీంతో నిరుపేదలు వస్తులుండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాస్తో కూస్తో కూలి నాలీ చేసుకునే వాళ్ళు ఇలాంటి బియ్యం తినలేక, ఎక్కువ డబ్బులు చెల్లించి బయట మార్కెట్లో బియ్యాన్ని దుకాణాలలో కొనుక్కుంటున్నారు. ఎలాంటి ఆధారం లేనివారు మాత్రం తప్పనిసరిగా పాడైన బియ్యంతోనే కడుపులు నింపుకోవాల్సి వస్తుంది. ఈ బియ్యం తింటే తమ ఆరోగ్య పరిస్థతి ఏంటని ఆందోళన చెందుతున్నారు.

నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామంలో ఎం. దయాకర్ కు చెందిన ఎఫ్పిఎస్ 1789003 ఒక్కటే ప్రభుత్వ రేషన్ దుకాణం ఉంది. గురువారం అతని దుకాణానికి స్టాకు సరఫరా అయ్యింది. సరఫరా అయిన బియ్యం మొత్తం తుట్టలు కట్టి, ముక్కి, తినడానికి వీలు లేకుండా ఉన్నాయి. శుక్రవారం అవే బియ్యాన్ని దయాకర్ పంపిణీ మొదలు పెట్టగానే కార్డుదారులు ఆ బియ్యాన్ని చూసి ఆగ్రహంతో డీలర్‌తో గొడవకు దిగారు. వారికి డీలర్ సముదాయించే ప్రయత్నం చేశారు. నిరుపేదలు ఆకలి తీర్చడం కొరకు పెట్టిన ఆహార భద్రత పథకం అమలు తీరుపై సంబంధిత అధికారులు ఇకనైనా శ్రద్ధ వహించి తమ ఆకలి బాధలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.





### కడుపులు నింపుకోడానికి రేషన్ బియ్యమే దిక్కు



మా కడుపులు నింపుకోవడానికి రేషన్ బియ్యమే దిక్కు. గత ఐదారు నెలల నుంచి ఇలాంటి ముక్కిన బియ్యమే వస్తున్నాయి. ఇదెందని డీలర్‌ను అడిగితే తనకు వచ్చిన స్టాకునే పంపిణీ చేస్తున్నానని ఇందులో నేను చేసేదేమీ లేదని చెప్తున్నాడు. పాడైన బియ్యాన్ని మేమేం చేసుకోవాలి, మా కడుపులు ఎలా నింపుకోవాలి? ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమపై దయ చూపి మంచి బియ్యం సరఫరా చేయాలి.

బి.యెల్లం, కార్డు దారుడు.

### స్టాకు మొత్తం పాడైన బియ్యం వచ్చాయి



తన దుకాణానికి గురువారం వచ్చిన బియ్యం స్టాకు మొత్తం పాడైన బియ్యం. మొత్తం తుట్టలు కట్టి ముక్కి పోయి ఉన్నాయి. కార్డు దారులు కోపగించుకుంటున్నారు, వారిని సముదాయించలేక పోతున్నా. తనకు సరఫరా అయిన బియ్యాన్ని తాను సరఫరా చేయగలను. ప్రతి 50 కేజీల బస్తాకుగానూ కిలో రెండు కిలో బరువు తక్కువ వస్తుంది. దీంతో కూడా ఇబ్బంది అవుతుంది. గత ఐదారు నెలల నుంచి ఇదే పరిస్తితి.

ఎం. దయాకర్, రేషన్ డీలర్

### స్టాకు లేకపోవడంతో వేరే జిల్లాల నుంచి తెప్పించాం



ఈ నెల మెదక్ గోడౌన్‌లో బియ్యం స్టాకు లేక పోవడంతో వేరే జిల్లాల నుంచి సరఫరా చేయించడం జరిగింది. సరఫరా కూడా ఆలస్యంగా మొదలైంది. ఏ డీలర్ దగ్గరైనా పాడైన బియ్యం సరఫరా అయ్యి ఉంటే ఆ బియ్యాన్ని పంపిణీ చేయొద్దని, ఆ బియ్యాన్ని వాపసు తీసుకొని మంచి బియ్యం ఇస్తామని డీలర్లకు ఆదేశించడం జరిగింది. మన జిల్లా గోడౌన్‌లో స్టాకు లేక ఈ పరిస్దితి ఏర్పడింది. భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. లబ్దిదారులు చింతించాల్సిన అవసరం లేదు.

తహసీల్దార్ సత్యనారాయణ, నార్సింగి మండలం

## నిజాంపేటలో తైబజార్ వేలం



**నవతెలంగాణ-నిజాంపేట**

నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ అనూష ఆధ్వర్యంలో శుక్రవారం తైబజార్ వేలంపాట నిర్వహించారు. ఈ తైబజార్ వేలంపాటలో తమ్మలి రమేష్, 3,00,000( మూడులక్షల) కు దక్కించుకున్నారని సర్పంచ్ తెలిపారు. ఆ యొక్క నిధులను గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ నిర్ణయించిన రేట్లను వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రాజేందర్,గ్రామ కార్యదర్శి నర్సింలు,ఉప సర్పంచ్ కొమ్మటబాబు, కారోబార్ కొండల్ రెడ్డి,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, తాడెం తిరుపతి, ఆగయ్య, గ్రామస్తులు లక్ష్మీ నర్సింలు, దేవుని రాజు, రఫిక్,తదితరులు పాల్గొన్నారు.

## లింగార్చనలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్



**నవతెలంగాణ-కౌడిపల్లి**

భసిత లింగార్చన 29వ బ్రహ్మోత్సవాల సందర్భంగా పూజల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి పాల్గొన్నారు. వెల్మకన్నలో స్వయంభుగా వెలసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద 11 ఫీట్లతో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భసితలింగార్చన లింగాన్ని ఏర్పాటు చేయటం గొప్ప విషయమని సునీతా రెడ్డి తెలిపారు. కుంకుమార్చన, పుష్పార్చనలు,బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావించాలన్నారు. సునీత రెడ్డి పాల్గొని లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21 నుంచి 23 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని పురోహితులు ఉమా శంకర్ శర్మ తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొని దేవుని కృప పొందాలని తెలిపారు. పూజలో పలు గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నవీన్ ఎంపిటిసి పురం అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్ నాగ్ సన్ పల్లి సర్పంచ్ ఎల్లం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

- జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్



**నవతెలంగాణ-నర్సాపూర్**

చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి ఆర్థికంగా అండగా ఉంటుందని జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ అన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సహాయ, సహకారాలతో ప్రభుత్వం నుంచి శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన బల్కంపేట కుమార్ కు మంజూరైన రూ.2.60 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వంజరి యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు వడ్ల అశోక్, గొల్ల రాములు, కామిని నగేష్, కుమ్మరి హన్మంత్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు గ్రామానికి చెందిన ముస్లిం, మైనార్టీలకు ప్రభుత్వం నుంచి వచ్చిన బట్టలను జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ శుక్రవారం అందజేశారు. అందరు కలిసి మెలిసి రంజాన్ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

## అమరుల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి

- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాగర్



**నవ తెలంగాణ-సంగారెడ్డి**

స్వాతంత్ర అమరుల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాగర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞాన శిక్షణ తరగతులలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బుర్రి ప్రసాద్‌లు మాట్లాడుతూ స్వాతంత్రంలో పోరాటంలో అమరుల స్ఫూర్తితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాటం చేయాలని కోరారు. కులమతాల పేర్లతో విద్యార్థుల మధ్య చిచ్చు పెడుతున్నారని విద్యార్థులు జాగ్రత్తగా గమనించాలని కోరారు. విదేశీ యూనివర్సిటీలు తీసుకొచ్చి విద్య వ్యాపారీకరణ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం యత్నిస్తుందన్నారు. యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు రావలసిన ఫెలోషిప్ ఇవ్వకుండా విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. శాస్త్రీయ విద్యా విధానానికై, అందరికీ విద్య, ఉపాధికై ఉద్యమించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ సహాయ కార్యదర్శి రాజేష్, శ్రీవాణి, స్రవంతి, మల్లేష్ హరీష్, దుర్గ ప్రసాద్, మైపాల్, నితిన్, విష్ణు, మహేష్ వంశీ ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తికి తీవ్రగాయలు



**నవతెలంగాణ-మర్కుక్**

విద్యుత్ షాక్ గురై వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్ గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మల్లన్న సాగర్ ఆర్ ఆండ్ ఆర్ కాలనీ ఎటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన గొడుగు రాజు(42) గజ్వేల్ మండల శ్రీగిరిపల్లి గ్రామ శివారులో ఉన్న తిరుమల క్రషర్ కంపెనీలో నీళ్ళ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. రోజు వారిలాగే క్రషర్ కంపనీ నుంచి అంగడి కిష్టాపూర్ వరకు దుమ్ము, దూళి లేవకుండా రోడ్డుపై నీళ్లను పోస్తున్నాడు. ఈ క్రమంలోనే అదే కంపెనీలో టిఎస్ 36టి,ఏ 3033 గల టిప్పర్ నడుపుతున్న డ్రైవర్ రోడ్డు పై ఉన్న గుంతలలో మట్టిని అన్‌లోడ్ చేస్తున్న సమయంలో సైడ్ కనబడకపోవటంతో రాజు సహాయం తీసుకున్నాడు. టిప్పర్‌లో ఉన్న మట్టిని అన్ లోడు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పైన విద్యుత్ తీగలకు తగిలి టిప్పర్‌ను పట్టుకుని సైడ్ చెబుతున్న రాజు విద్యుత్ షాక్ తగిలి రోడ్డుపై పడిపోయి రక్తం మడుగులో కొట్టుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా తోటిడ్రైవర్ కు సహాయం చేద్దామని వచ్చిన రాజుకు విద్యుత్ షాక్ తగిలింది చూసిన టిప్పర్ డ్రైవర్ పారిపోయేందుకు యత్నించాడు. ఇది గమనించిన స్థానికులు టిప్పర్ డ్రైవర్‌ను పట్టుకుని క్రషర్ యాజమానికి, సూపర్‌వైజర్ కు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో ఓ ప్రైవేట్ వాహనంలో స్థానికులు రాజును గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యంలో ప్రజ్ఞాపూర్ వద్ద ఎదురు కావటంతో ఆసుపత్రికి తరలించారు. క్రషర్ కంపెనీ, సూపర్‌వైజర్ల నిర్లక్ష్యమే రాజు ప్రాణం మీదికి వచ్చిందని స్థానికులు ఆరోపించారు.

## మీసేవ, ఈ సేవల్లో సదరం స్లాట్

**నవతెలంగాణ-మెదక్ రూరల్ :**

వికలాంగులను గుర్తించి అర్హత గలవారికి సదరం ధ్రువీకరణ పత్రం ఇచ్చుటకు ఏప్రిల్, మే మాసాలకు సంబంధించి శిబిరం తేదీలను మీ సేవ, ఈ-సేవ కేంద్రాలకు కేటాయించామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించు వైద్య పరీక్షలకు హాజరు కాగోరు దివ్యాంగులు తమ సమీపంలోని మీ-సేవా, ఈ-సేవ కేంద్రం నందు ఆన్ లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని రసీదులో కేటాయింపబడిన రోజు ఉదయం 9 నుంచి మధ్యాన్నం 12 గంటల వరకు హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు తమ వెంట మీ సేవ రసీదు, ఆధార్ జిరాక్స్, ఫోటో, సంబంధిత మెడికల్ రిపోర్ట్స్‌తో హాజరు కావలసినదిగా తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు సదరం క్యాంప్ కు హాజరు కావలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## రంజాన్ బట్టల పంపిణీలో సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డికి అవమానం

### పార్టీ మార్పు ఆలోచనలో వెంకటేశ్వర్ రెడ్డి



**నవతెలంగాణ-కౌడిపల్లి:** ముస్లిం సోదరులకు రంజాన్ బట్టల పంపిణీలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి అవమానం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తహసీల్దార్ కమలాద్రి అధికారుల నిర్లక్ష్యంతో ముస్లిం సోదరులకు కౌడిపల్లిలో బట్టల పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్‌ను ఆహ్వానిం చకపోవడం బాధ కలిగించిందన్నారు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి నర్సాపూర్ పట్టణంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కూడా తమకు సమాచారం ఇవ్వకపోవడమేంటని ప్రశ్నించారు గతంలో అధికారులు నిర్లక్ష్యంతో కూడా తమను అవమానపరచాలని ఆయన గుర్తు చేశారు. 2001 నుంచి టిఆర్ఎస్ పార్టీలో బలమైన కార్యకర్తగా పార్టీ ఆదేశాల మేరకు ఏ పని అప్పజెప్పినా విజయవంతం చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రతిసారి అవమానాలు భరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీలో ఉండాల్సిన అవసరం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, చంద్రం, శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్లు తిరుమలేష్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ





**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

రాష్ట్రంలో అన్ని కులాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ వారిని ఆదుకుంటున్నట్టు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శివ్వగోని పెంటాగౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగారెడ్డిపేట గ్రామంలో సర్పంచ్ శివ్వగోని సుగుణమ్మ మైనారిటీ సోదరులకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ పండగలను ఆనందంగా నిర్వహించుకోవాలనే లక్ష్యంతో హిందువులకు బతుకమ్మ క్రిస్టియన్‌లకు మైనారిటీ ముస్లింలకు బట్టలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, మైనారిటీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఎంపీపీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీలు దత్తు వీణ సుభాష్ గౌడ్ కో ఆప్షన్ సభ్యులు యదుల్ నాయకులు వేణుగోపాల్ గౌడ్ సురేష్ గౌడ్ మల్లేశం అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలోనే అభివృద్ధి సాధ్యం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నవతెలంగాణ- చేగుంట**

రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలని, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో శుక్రవారం ఆత్మగౌరవ యాత్రలో భాగంగా ఇల్లిల్లు తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో పేదవాడు వైద్యం చేసుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చిందన్నారు. అలాగే 104 ,108 అంబులెన్సను తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో లక్ష రూపాయలు రైతులకు రుణ మాఫీ చేస్తే, తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ చేయడంలో విఫలమైందన్నారు. గ్యాస్ ధర కాంగ్రెస్ పాలనలో రూ, 500 ఉంటే, బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రూ, 1200 లకు ధర పెంచారని, అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీతోనేనని, 9 సంవత్సరాల కాలంలో ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తాను గెలిచిన తర్వాత ప్రతి గ్రామంలో ప్రతి సోమవారం ప్రజాదర్బార్ పెట్టి ప్రజల సమస్యలు పరిష్కరించి దుబ్బాక నియోజకవర్గన్నీ తన తండ్రి ముత్యం రెడ్డి అడుగుజాడల్లోనే నడుస్తానని, అదే రకంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రతాప్ గౌడ్, యాద గౌడ్, రమేష్ గౌడ్, బాబు, సుధాకర్, బోనాల బాబు, నవీన్, సీనియర్ నాయకులు వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కాశభోయిన శ్రీనివాస్, అన్నం ఆంజనేయులు, అన్వర్, ఎరుకల నరసయ్య, అజయ్, రమేష్, మహేష్ ,,వేణు , ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు దేశానికే ఆదర్శం



- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**నవతెలంగాణ-నర్సాపూర్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని టిక్యాదేవమ్మగూడ తండాలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, సర్పంచ్ తుక్య నాయక్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలను పట్టించుకోకుండా అందత్వానికి గురైతున్నారని గ్రహించిన సీఎం కెసిఆర్ ప్రభుత్వం గ్రామాలలోనే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించేందుకే కంటివెలుగు శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగొట్టిముక్కుల సర్పంచ్ గొల్ల చంద్రకళ శ్రీశైలంయాదవ్, చెన్నాపూర్ యుద్ధంరెడ్డి, శ్రీనివాస్ నాయక్, వైద్య బృందం డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ మధు, మౌనిక, సూపర్ వైజర్ జయలక్ష్మి, ఎఎన్ఎంలు, స్వర్ణలత, దీనా, ప్రసన్న, అంగన్వాడీ టీచర్ సంతోష, ఆశవర్కర్లు స్వప్న, శాంత, రేణుక, సబిత, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ -చిలిపిచేడ్**



కంటి వెలుగు నిరుపేదలకు వరమని, కంటి చూపును బాగు చేస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని మండలం సర్పంచుల పోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గ రెడ్డి అన్నారు. శుక్రవారం చిలిపిచేడు మండల కేంద్రంలో కంటి వెలుగును ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు పథకంతో ప్రభుత్వం అందత్వ నివారణ లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి వెలుగు వైద్య శిబిరాలు పనిచేస్తున్నాయన్నారు. పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య, వైద్యఅధికారి సృజన, ఎంపీడీవో శశి ప్రభ, ఎంపీపీ వినోద, ఎస్సై మహ్మద్ గౌస్ నాయకులు దుర్గా రెడ్డి, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వంత ఖర్చులతో దహన సంస్కారాలు చేసిన సర్పంచ్



**నవతెలంగాణ-నిజాంపేట**

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో రాత్రి నిరుపేద కుటుంబానికి చెందిన బాలసంత ఎల్లవ్వ చనిపోయిన విషయం తెలుసుకున్న సర్పంచ్ తమన్న గారి కృష్ణవేణి మధుసూదన్ రెడ్డి ఆమె అంత్యక్రియలను స్వంత ఖర్చులతో స్వయంగా దగ్గరుండి నిర్వహించారు. సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ నిరుపేద బాలవ్వ చనిపోవడం చాలా బాధాకరం ఆమె దహన సంస్కారాలు చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు నిరుపేదలకు దహన సంస్కారాలు చేయడం వలన పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతల నాగరాజు, మోహన్ రెడ్డి ,చింతల మల్లేశం, గుర్రం ఐలయ్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తా

- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



**నవతెలంగాణ-హవెలిఘనపూర్**

మెదక్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచన్ పల్లి గ్రామంలోని ఎమ్మెల్సీ ఫామ్ వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా నియామకమైన మెదక్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ ప్రతినిధులను ఎమ్మెల్సీ సన్మానించగా ఎమ్మెల్సీని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు పనిచేయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల కార్పస్ ఫండ్ కింద రూ 100 కోట్లు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దొంతి నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌరవ అధ్యక్షుడు కామాటి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చారి సలహాదారులు చంద్ర శేఖర్, గోపాల్ గౌడ్, వికాస్, రాజశేఖర్, నవీన్, సురేందర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రియాజ్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సిద్దు,రాజగౌడ్,లక్ష్మణ్, నాగరాజు శర్మ,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల స్మశాన వాటిక కోసం 5 ఎకరాల స్థలం

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**నవతెలంగాణ-నర్సాపూర్**

నర్సాపూర్ పట్టణంలోని ముస్లిం మైనార్టీల స్మశాన వాటిక కోసం 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని వెల్దుర్తి వెళ్లే మార్గంలో 731 సర్వే నంబర్ భూమిలో ముస్లింల స్మశాన వాటిక కోసం కేటాయించిన ఐదెకరాల స్థలాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటిక స్థలం మున్సిపాలిటీ ఆధీనంలో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, సర్పంచుల పూర్వం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నాయకులు హబీబ్ ఖాన్, నాగేష్, లక్ష్మణ్ గౌడ్, ఉన్నారు.

## మన ఊరు మనబడి పనులను తొందరగా పూర్తి చేయాలి

- పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్



**నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మంజూరైన మన ఊరు మనబడి పనులను వీలైనంత తొందరగా పూర్తిచేయాలని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పేట ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెద్ద శంకరంపేట మండలానికి మన ఊరు మన బడి ద్వారా 16 పాఠశాలలకు నిధులు మంజూరు కాగా దాదాపు పది పాఠశాలలో పనులు పూర్తిస్థాయిలోకి వచ్చాయన్నారు. రామోజీ పల్లి పెద్ద శంకరంపేట పట్టణాలలో పనులు నత్తనడకన సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
సిద్దిపేట
శనివారం 22 ఏప్రిల్ 2023



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**నవతెలంగాణ-మద్దూరు**

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన రావుల కృష్ణస్వామికి రూ.15,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎస్ నాయకులు నాగపూర్ కిరణ్ కుమార్ గౌడ్ బాధితునికి అందించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రావుల కృష్ణస్వామి అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యానికి ఖర్చు అయిన విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయడంతో ప్రభుత్వం అతనికి రూ.15,500 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరుకు సహకరించిన నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పరి లింగయ్య, బల్లనే కనకయ్య, రేగొండ కనకయ్య, మల్ల వెంకటాద్రి, బెక్కల్ దేవస్థానం డైరెక్టర్ గొట్టపర్తి వెంకటయ్య, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అయిల్ పామ్ పంటలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఉద్యానవన శాఖ అధికారి సౌమ్య



**నవతెలంగాణ-మర్కుక్**

అయిల్ ఫామ్ పంటలను సాగు చేస్తున్న రైతులు వేసవి కాలంను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ గజ్వేల్ డివిజనల్ అధికారి సౌమ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ ఆయిల్ ఫామ్ పంటలను ఎఈవో రజనీ కాంత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయిల్ పామ్ పంటలలో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, కావున అయిల్ పామ్ చెట్ల పాదుల చుట్టూ పచ్చిరొట్టె ఎరువులైన జనుము, జీలుగా పంటలను వేయాలన్నారు. పంటలకు మొగిపురుగుల బారి నుంచి కాపాడుకునేందుకు గుళికలను వేయాలని సూచించారు.

## ముస్లింలకు పరమ పవిత్రమైనది రంజాన్ మాసం

- ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి



**నవతెలంగాణ-చేర్యాల**

ముస్లింలకు పరమ పవిత్రమైనది రంజాన్ మాసం అని జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని షాదీఖానాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని హిందువులు, ముస్లింలు భాయ్ భాయ్ అనుకుంటూ ప్రేమ ఆప్యాయతలతో నిర్వహించుకునే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సీఐ పీ. సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ జీ.రాజేంద్ర కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్‌లు కొంగరి గిరిధర్, పచ్చిమడ్ల సిద్దిరాములు గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, పట్టణ అధ్యక్షులు యాట బిక్షపతి, చింతల పరశురాములు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల మండల కేంద్రంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎస్.కె. ఆరిఫాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు ఐదు మండలాలకు చెందిన విద్యార్థులు మండల కేంద్రానికి వచ్చి చదువుతున్నారని మండల కేంద్రంలో హాస్టల్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పోస్ట్ మెట్రిక్ హాస్టల్, ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ఎమ్మెల్యే రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొల్ల సంజీవ్, మధు, ఇర్రి రాకేష్, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

## కంటి వెలుగు పేదలకు వరం

- జిల్లా అదనపు కలెక్టర్ ముజిమిల్ ఖాన్



**నవతెలంగాణ-సిద్దిపేట**

కంటి వెలుగు పథకం పేదలకు వరమని, ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజిమిల్ ఖాన్ అన్నారు. 19వ వార్డులోని అరుంధతి కళ్యాణ మండపంలో ప్రారంభమైన కంటి వెలుగు పథకాన్ని కౌన్సిలర్ గ్యాదరి రవీందర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎప్పుడు పరితపిస్తూ ఉంటారన్నారు. కంటి వెలుగు పథకం ద్వారా పేద ప్రజలందరికీ ఉచితంగా కండ్ల అద్దాలు, మందులతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్ కూడా చేయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.


## గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**నవతెలంగాణ-దౌల్తాబాద్**

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని తిమ్మకపల్లి గ్రామానికి చెందిన కర్ణంపల్లి బాల్ రెడ్డి (45) అనే రైతు దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామ శివారులో 14 ఏప్రిల్ 2023 సాయంత్రం దుబ్బాక పట్టణానికి వెళ్లి తిరిగి వస్తుండగా దొమ్మాట, సూరంపల్లి రెండు గ్రామాల మధ్య ప్రమాదం జరిగి గాయాల పాలయ్యారు. కాగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి బాల్‌రెడ్డి మృతి చెందాడు. మృతుడి సోదరుడు కర్ణంపల్లి దశమంత రెడ్డి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి




**నవతెలంగాణ-ములుగు**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఎంపీపీ, ఎంపీడీవో, ఎంపివోలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, గజ్వేల్ డివిజన్ కోఆర్డినేటర్ ప్రశాంత్, మండల అధ్యక్షుడు వేణు, జనరల్ సెక్రటరీ సత్యం, మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బాల్ చెంద్రం కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్



**నవతెలంగాణ-చేర్యాల**

పేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. చేర్యాల పట్టణం నిరుపేద కుటుంబానికి చెందిన కళ్యాణపు ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతూ గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు కావడంతో ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుంచి రూ.60 వేలు మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును శుక్రవారం కిరణ్ కుమార్ మృతుని భార్య భూలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన కిరణ్ కుమార్, మంత్రి హరీశ్‌రావు, సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు యాట బిక్షపతి, బాబు, రవి, కృష్ణ, సాయి, ఉదయ్, వెంకట్, బాబు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ దుస్తులు పంపిణీ



**నవతెలంగాణ-జగదేవపూర్**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎంపీడీఓ కార్యాలయంలో ముస్లిం కుటుంబాలకు ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మండల కో అప్షన్ ఎక్బల్, మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కవిత, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండలాధ్యక్షుడు నరేష్, మాజీ సర్పంచ్ కర్ణాకర్, మండల నాయకులు మునీర్, కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ నాగరాజు, శాఖ అధ్యక్షుడు తహశీల్దార్ రఘువీరరెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వంటావార్పుతోనైనా పాలకవర్గానికి కనువిప్పు కలగాలి

- జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్
- ఇంటి పన్నులు తగ్గించాలని వంటావార్పుతో నిరసన





**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల మున్సిపాలిటీలో నెలకొన్నటువంటి వాస్తవిక పరిస్థితులను ఎమ్మెల్యే జిల్లా మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రికి సమస్య తీవ్రతను వివరించడంలో మున్సిపల్ పాలకవర్గం ఘోరంగా విఫలమైందని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. వంటావార్పు ఏర్పాటు సందర్భంగా నిర్వహించిన సభలో అఖిలపక్ష జేఏసీ నాయకులు మాట్లాడుతూ పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ అనేక ధర్నాలు, బంద్‌లు, రాస్తారోకోలు నిర్వహించినప్పటికీ పాలక వర్గం, మున్సిపాలిటీ అధికార యంత్రాంగానికి ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మున్సిపల్ పాలక మండలి అర్థం చేసుకోకుండా ప్రజలపక్షాన పోరాడుతున్న జేఏసీపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వంటా వార్పుతోనైనా పాలకులు, అధికారులు జ్ఞానోదయం తెచ్చుకుని పాత పద్ధతిలోనే పన్నులు వసూలు చేయాలని కోరారు. పన్నులు తగ్గిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నా పాలకవర్గం ఎంత తగ్గించారో జీవో విడుదల చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, సీపీఐ(ఎం) ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, మాజీ జడ్పీటీసీలు దాసరి కళావతి కొమ్ము నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, బీఎస్పి జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు బసవగల్ల సిద్ధయ్య, ప్రజా ఫ్రంట్ జనగామ జిల్లా అధ్యక్షులు పాకాల వెంకన్న, టీడీపీ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షుడు బద్దిపడగ నరసింహారెడ్డి, జేఏసీ అఖిలపక్షం నాయకులు అవుషర్ల యాదయ్య, మంచాల చిరంజీవులు, బుట్టి భిక్షపతి, రాళ్లబండి శశిధర్, గుస్క వసంతి, ఈరి భూమయ్య, కొంగరి వెంకట్ మావో, నక్కల యాదవ రెడ్డి, రాళ్లబండి నాగరాజు, సనవాల ప్రసాద్, పుట్ట రాజు, బండి సుదర్శన్, ఆముదాల రంజిత్ రెడ్డి, బండారి సిద్దులు, ఉడుగుల శ్రీనివాస్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఏఐఎఫ్ బీ, బీఎస్పీ, టీడీపీ, చాబర్ ఆఫ్ కామర్స్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఇంటి పన్ను బాధితుల సంఘం నాయకులు, వ్యాపార వర్గాలతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈద్ ముబారక్



### నేడే పవిత్ర రంజాన్ పండుగ

**నవతెలంగాణ-బెజ్జంకి**

ఉపవాసము, ప్రార్థనలు, దానధర్మాలతో నెల రోజుల పాటు నియమనిష్ఠలతో గడపడమే రంజాన్ మాసం ప్రత్యేకత. ముస్లిం సోదరిసోదరులు ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ముస్లిం మతానికి మూల సూత్రములు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరి సోదరులు సూర్యోదయం అయ్యాక ఉపవాసం ప్రారంభించి సూర్యాస్తమయం అయ్యాక ఉపవాసాలను విరమిస్తారు. పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత పవిత్రంగా నిర్వహించుకుంటారు. ద్వేషాలన్నీ సమసి ప్రేమపూరిత భావం ఇనుమడిస్తుంది. రంజాన్ పండుగ.మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చే రమదాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు.

> పండుగలు మానవుల జీవన స్రవంతిలో భాగమై జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తున్నాయి. 'పండుగ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా దాని వెనుక ఒక సందేశముంటుంది. పండుగ అనే పదం మానవాళికి ఒక హితాన్ని బోధిస్తుంది. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతల కలయికే 'రంజాన్' మాసం ప్రత్యేకత. నేడే పవిత్ర రంజాన్ పండుగ.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



నవతెలంగాణ-కొండపాక : రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాజీవ్ రహదారి తిమ్మారెడ్డిపల్లి వద్ద శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. కుకునూరు పల్లి ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం ఓర్సు మల్లేష్ (45) హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తుండగా తిమ్మారెడ్డిపల్లి గ్రామం వద్ద లారీ ఆపి రోడ్డు అవతలి వైపు ఉన్న హోటళ్ల వద్ద టీ తాగి లారీ వద్దకు వస్తున్న క్రమంలో డివైడర్ దాటుతుండగా హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**నవతెలంగాణ-మద్దూరు :** దూల్మిట్ట మండలంలోని కూటిగల్ కొండాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటిగల్ గ్రామానికి చెందిన నల్ల ఉప్పలయ్య కుటుంబానికి రూ.10 వేలు, కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలికట్టి రాజిరెడ్డి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోమ బాలమణి, బాలకృష్ణ, డిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, సత్తయ్య, మాజీ సర్పంచ్ నల్ల నిర్మల సత్తయ్య, ఆరే సాయిలు, గోలి రాజన్న, కనకయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి పెట్టింది పేరు తెలంగాణ

- మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్



**నవతెలంగాణ-మర్కుక్**

తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు దుస్తులను తహశీల్దారు భాగ్యరేఖ, మండల కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్‌తో కలసి అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తున్నారన్నారు. రంజాన్ పండుగను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతున్నామని, మసీదులు, ఈద్గాల అభివృద్ధికి, మరమ్మతులకు నిధులిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అచ్చంగారి భాస్కర్, మొండి బాగ్య బిక్షపతి, పుట్ట మంజుల నర్సింలు, గాజే నర్సింలు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, ఆర్‌ఐలు నర్సింలు, హరిశ్, వివిధ గ్రామాల ముస్లిం సోదరులు తదితరులున్నారు.

## పెద్దమ్మ వార్షికోత్సవానికి హాజరు కావాలని ఎంపీకి ఆహ్వానం



**నవతెలంగాణ-తొగుట**

పెద్దమ్మ వార్షికోత్సవానికి హాజరు కావాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి ముదిరాజ్ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. శుక్రవారం మండలంలోని వేంకట్రావుపేట గ్రామంలో ఈ నెల 28 నుంచి 29 వరకు జరగనున్న పెద్దమ్మ కల్యాణోత్సవానికి ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు తిప్పరమైన నర్సయ్య, ఎంగలి రాములు, బొగ్గుల నర్సింలు, పంది నర్సింలు, వోలపు నారాయణ, బొగ్గుల బాలయ్య సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పెద్దమ్మ కల్యాణోత్సవంకు హాజరవుతామని, ముదిరాజ్‌ల అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను కలిసిన మేకల



**నవతెలంగాణ-మర్కుక్**

రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ధర్మన్న ముదిరాజ్ , రాధాకృష్ణ ముదిరాజ్ తదితరులున్నారు. అనంతరం శాసన మండలి డిప్యూటీ చైర్మెన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్‌ను కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా, మండల, గ్రామ కమిటీలను పునర్నిర్మాణం చేయాలని నిర్ణయించారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను త్వరలోనే నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.

## రంజాన్ ముబారక్ చిత్రం ఆవిష్కరించిన అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం



**నవతెలంగాణ-సిద్దిపేట**

రంజాన్ పండుగను పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో శుక్రవారం నూరే ఈదుల్ ఫితర్ 'రంజాన్ ముబారక్' చిత్రాన్ని ప్రఖ్యాత అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రపంచ మానవాళికి సామరస్యం, సౌభాతృత్వం, ఐకమత్యం, సుఖ సంతోషాలు, శాంతి భద్రతలు అందించాలని సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరాహ్య చిత్రకారుడు నహీంరుస్తుం, మహ్మద్ రహీం, గ్రెట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా సర్వ సభ్య సమావేశం





**నవతెలంగాణ-ములుగు**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ములుగు ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్ ఏఎంసీ చైర్మన్ జహంగీర్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు వారి వారి ఎజెండాలు చదివి వినిపించారు. మిషన్ భగీరథ ఏఈ మీ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు. అలీ నగర్ గ్రామంలో కొండపోచమ్మ సాగర్ నిర్మించే క్రమంలో ఉన్న సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు. ప్రతి గ్రామంలో ఏదోక సమస్య ఉందని సమస్యలు పరిష్కారం చేయనప్పుడు సమావేశానికి మీరు ఎందుకు వస్తున్నారని వారిని వాగునుతి సర్పంచ్ వెంకటేష్ ప్రశ్నించారు. కొక్కొండ సర్పంచ్ బంగ్లా గణేష్ మాట్లాడుతూ కొక్కొండ గ్రామంలో నాలుగు నెలల నుంచి విద్యుత్ పనులు పూర్తి కాలేదని హరీశ్‌రావుతో మాట్లాడించిన కూడా పనులు ఎందుకు చేయడం లేదని నిలదీశారు. వారంలోగా తమ పనులు చేయకపోతే మళ్లీ మంత్రి దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేస్తానని గణేష్ అన్నారు. ములుగులో అధికారుల పాలన నడుస్తోందని, అందుకు నిదర్శనం అచ్చయ పల్లి గ్రామంలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అధికారులే సర్పంచ్ ఎంపీటీసీ లకు సమాచారం ఇవ్వకపోవడం దీనికి నిదర్శనమపాకపనేజ బ్రతికున్న మనుషులను చనిపోయారని రాయడం బాధాకరమన్నారు అలాంటప్పుడు ప్రజా ప్రతినిధులుగా తామెందుకని గ్రామాలలో అధికారులు పరిపాలన కొనసాగించాలని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ జహంగీర్ మాట్లాడుతూ అధికారులు ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీఎం నియోజకవర్గంలో ములుగుకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఎన్ని నిధులు కావాలన్నా సీఎం ఇస్తున్నారని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఏదేమైనా ములుగు మండలంలో ప్రజాప్రతినిధులు అధికారుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ అంజి రెడ్డి, ఎంపిపి దేవేందర్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## భూమి వేలం సొమ్మును ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తాం



**నవతెలంగాణ-జగదేవపూర్**

జగదేవపూర్ మండల పరిదిలోని తీగుల్ గ్రామంలో గల శ్రీ వెనుగోపల స్వామి దేవస్థానానికి చెందిన 25 ఎకరాల భూమికి శుక్రవారం వేలం పాట నిర్వంచారు. సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు పర్యవేక్షణలో ఎండోమెంట్ అధికారులు ఇన్స్పెక్టర్ రంగాచారి, ఇఓ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి అధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఒక్క సంవత్సరానికి పంట పండిచుకోవడం కొసంగాను వేలంపాట నిర్వహించారు. ఈ సంవత్సరం దాదాపు రూ.2 లక్షలు వేలం పాటలో లభించిందన్నారు. రైతుల నుంచి మొదటగా డిపాజిట్లు తీసుకొని స్వల్ప వ్యవధిలో దేవస్థాన అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుంది అని ఎండోస్ మెంట్ అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఉన్న గుడి కూడా శిథిలావస్థకు చేరుకుందని ప్రభుత్వం చొరవ చూపి తక్షణమే గుడి నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. ఈ వేలం పాటలో రైతుబంధు కో ఆర్డినేటర్ బట్టు సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు దాదాపు రెండు వందల మంది రైతులు పాల్గొన్నారు.

## సీపీఆర్ శిక్షణలో పాల్గొన్న పోలీసులు



**నవతెలంగాణ-వర్గల్**

గౌరారం పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, రోడ్డు వెండర్స్, హెచ్ కె ఆర్ పెట్రోలింగ్ సిబ్బందికి శుక్రవారం గౌరారం లక్ష్మీ మాధవి ఫంక్షన్ హాల్‌లో సీపీఆర్‌లో శిక్షణ ఇచ్చారు. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ డాక్టర్ అనూష, డాక్టర్ దీప్తి, ఏసిపి చంద్రభాను, ఈఎంటి రాజకుమార్, రమేష్ గౌడ్, రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, గౌరారం ఎస్ఐ సంపత్‌ల ఆధ్వర్యంలో సిపిఆర్ (కార్డియో పుల్మనరీ రిససిటేషన్)పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత డాక్టర్లు, ఏసీపీ, పోలీస్ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ రోడ్ సేఫ్టీ, జీవికె ఈఎంఆర్‌ల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ల వారీగా సిపిఆర్ శిక్షణ, సిపిఆర్ విధానాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. ఈ విధానంపై పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అయితే సిపిఆర్ ప్రక్రియ ఏ రకంగా చేయాలనే విషయంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర రోడ్ సెఫ్టీ, జీవికె ఈఎంఆర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రధానంగా కరెంట్ షాక్ తగిలినప్పుడు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో, అకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన సమయంలో, శ్వాస సమస్యలు వచ్చి గుండె ఆగిపోయిన సందర్భాలలో సిపిఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఇలాంటి సమయాలలో ఛాతీ మీద పలుమార్లు బలంగా నొక్కడం వల్ల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని చెప్పారు.

## సోషల్ మీడియా ద్వారా బాలికలు మోసపోవద్దు



**నవతెలంగాణ-జగదేవపూర్**

జగదేవపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా బాలికల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించబడుతున్న కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. శారీరక దృఢత్వం కూడా పెంపొందుతుందన్నారు. బాలికలు సంఘంలో తాము ఉన్న పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని తెలిపారు. వేసవికాలం సెలవులు సమీపించడంతో బాలికలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. కరాటే శిక్షణ పత్రాలను విద్యార్థులకు అందించారు. ఎవరి వల్ల నైనా తమకు అభద్రతాభావం ఉందనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, లేదా 100 కు ఫోన్ చేసినట్లయితే వెంటనే స్పందించి అండగా ఉంటామన్నారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా సోషల్ మీడియాను ఉపయోగించి కొత్త వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మోసపోవద్దని తెలిపారు. అనంతరం కరాటే మాస్టర్ ఆంజనేయులును పాఠశాల తరుపున శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఉమామహేశ్వరి, కరాటే మాస్టర్ ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులున్నారు.

## కేతకిలో శతచండి మహాయగం

### -ముఖ్యఅతిథులుగా హాజరైన వివిధ మాఠాధిపతులు



నవతెలంగాణ ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ శత చండీయాగాని తొగుట పీఠాధిపతి మాధవ నంద సరస్వతి, బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, దనశ్రీ హీరేమఠ పీఠాధిపతి, వీరేశ్వర శివాచార్య హాజరయ్యారు. సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాగంలో పాల్గొన్నారు.ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నీలా వెంకటేశం, ఇంచార్జ్ ఈవో శశిధర్, ధర్మకర్తలు, అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతా ప్రభాకర్ జన్మదినం సందర్భంగా నిత్యవసర సరుకులు అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం నిర్మల పునరావాస కేంద్రంలో భీమ్ సోల్జర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ పల్పనూరి శేఖర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతా ప్రభాకర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని కోరారు. ఆయన పూర్తి ఆరోగ్యంతో కోలుకుని ప్రజా జీవితంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ సోల్జర్స్ నాయకులు కొత్లపుర్ శ్రీకాంత్, చిట్టి శ్రవణ్ కుమార్ , జగదీశ్వర్,మహేందర్, సుఖేందర్,దుర్గా ప్రసాద్, చంద్ర మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## 18ఏండ్లు నిండితే ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అందోల్ తహసీల్దార్ వెంకటేష్ సూచించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఓటరు నమోదు, ఓటర్ చైతన్యం, జాబితాను మార్పులు ,చేర్పులు పై చర్చించడం జరిగిందన్నారు. యువతలో చైతన్యం నింపి కొత్త ఓటర్ల నమోదును పెంచేందుకు కృషి చేయాలన్నారు. చనిపోవడం, ఒకటికంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉండడం, స్థానికంగా ఉండకపోవడం వలన ఓటర్ల జాబితాను నుండితొలగించిన ఓటర్ల జాబితాను రాజకీయ ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి. రంగల్ల. రమేష్, బహుజన్ సమాజ్ పార్టీ అందోల్ నియోజకవర్గం ఇన్చార్జి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో అధిక లాభాలు

- ములుగు ఉద్యాన విశ్వవిద్యాలయంలోఉద్యాన పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశంలో శాస్త్రవేత్తలు
- సాంకేతిక పరిజ్ఞానం కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ-ములుగు

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వారు, ఉద్యాన పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశాన్ని శుక్రవారం పరిపాలన భవనం ములుగులో నిర్వహించారు. శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికా రులు, రైతులు వారి సమస్యలను గుర్తించి, చర్చించి పరిశోధన చేయాల్సిన అంశాలు, ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం రైతులకు ఎలా చేరవేయాలి అనే అంశం పైన భవిష్యత్తు ప్రణాళికను రూపొందించారు. ఉపకులపతి డాక్టర్. బి. నీరజ ప్రభాకర్, మాట్లాడుతూ.. ఈ ఉద్యాన పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశంలో శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు, రైతుల భాగస్వామ్యంతో ఉద్యాన పంటలలోని ముఖ్యమైన సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపే ఒక వేదిక అవుతుందన్నారు. ఉద్యాన పంటలు సాగు చేయడం వల్ల ఎక్కువ ఆదాయం పొందవచ్చని, అలానే రాష్ట్రంలో పసుపు, మిరప, మామిడి, బత్తాయి సాగు మరియు ఉత్పతుల్లో ముందంజలో ఉన్నావ న్నారు. కూరగాయలు కూడా ఎక్కువ మొత్తంలో వేరువేరు రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. అలా కాకుండా రైతులు అనుకూల సమయాల్లో వివిధ కూరగా యలను పండించడం వల్ల మార్కెట్ రేటు ఎక్కువ పొందవ చ్చని, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనుకూల సమయాల్లో పండించే కూరగాయల పంటల రకాలపై ఉద్యాన విశ్వవిద్యాలయ పరిశోధన స్థానాల్లో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. అలాగే వరి ,పత్తికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పాము సాగు దానిలో అంతర పంటలు గా కూరగాయల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం భారతదేశ జనాభా మొదటి స్థానంలోకి వస్తున్నందున, జనాభా అందరికీ ఆహార భద్రత, పోషక భద్రత కల్పించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. విశ్వవిద్యాలయం ప్రతి సంవత్సరం ఉద్యాన పంటల్లో ఉన్న సమస్యలను ఉద్యాన అధికారులు , విస్తరణ అధికారుల ద్వారా గుర్తించి ఆ సమస్యలను ఉద్యాన విశ్వ విద్యాలయ పరిధిలోని 11 పరిశోధన స్థానాల్లో పరిశోధనలు చేపడుతూ.. ఈ నూతన సాంకేతికతను విస్తరణ అధికారుల ద్వారా వివిధ కార్యక్రమాలు గ్రామాల్లో చేపడుతూ రైతులకు చేరవేస్తున్నామన్నారు. ఉద్యాన సహాయ సంచాలకులు వి.బాబు మాట్లాడుతూ.. తెలంగాణలోని ఉద్యాన పంటల పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలను వివరిస్తూ ముఖ్యంగా మిరపలో నల్ల తామర పురుగు ఉధృతి , పరిశోధన స్థానంలో విడుదలైన రకాలను ఎక్కువ మొత్తంలో రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే ముదురు మామిడి తోటలో కొమ్మ కత్తిరింపుల పైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. తదనంతరం వివిధ పంటలైన పసుపు, కూరగాయలు, పులు చిరుధాన్యాలు లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కరపత్రాల పుస్తక రూపంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్. బి. నీరజ ప్రభాకర్ ఆవిష్కరించారు. డాక్టర్. ఏ. భగవాన్ పరిశోధన సంచాలకులు మాట్లాడుతూ.. ఉద్యాన విశ్వవిద్యాలయం నుండి విడుదలైన రకాలు మరియు సాంకేతిక పరిజ్ఞానంను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అలానే డాక్టర్. ఎ. కిరణ్ కుమార్, విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు, విశ్వవిద్యాలయం చేపడుతున్న వివిధ విస్తరణ కార్యక్రమాల గురించి వివరించారు. తర్వాత డాక్టర్. టి. సురేష్ కుమార్ జోనల్ హెడ్, ఉద్యాన పంటలలోని పరిశోధన విస్తరణ అంతరాలను వివరించారు. తదనంతరం డాక్టర్.ఏ. కిరణ్ కుమార్, విస్తరణ సంచాలకులు, రైతులు, ఉద్యాన అధికారులకు శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, విస్తరణ అధికారులు ఉద్యాన పంటలో అడిగిన వివిధ సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, జోనల్ హెడ్స్, వివిధ పరిశోధన స్థానాల అధిపతులు, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్స్, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఉద్యాన శాఖ అధికారులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

నవతెలంగాణ-కల్హేర్

రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమ కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి.. నిరంతరం వారి అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని జెడ్పీటీసీ నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని మీర్ఖాన్‌పేటలో బీఆర్ఎస్ మైనారిటీ జిల్లా నాయకులు ఎండి ఇస్మాయిల్ పటేల్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన రంజాన్ పండగ ఇఫ్తార్ విందులో జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ నారాయణఖేడ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మెన్ బాసిత్ తో కలిసి జెడ్పీటీసీ హాజరై ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఇస్మాయిల్ పటేల్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎన్ యాకోబు, రాపర్తి సర్పంచ్ ఎం శ్రావణ్ కుమార్, కల్హేర్ సర్పంచ్ లక్ష్మీ బాలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి సాయిలు, కుమ్మరి లక్ష్మయ్య, నీరుడి ఇమ్మయ్య, చాకలి సాయిలు, అన్న రావు పంతులు, కూలి బీమయ్య, షాహిద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగుకు విశేష స్పందన

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ 11వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. ఈ శిబిరాన్ని 11వ వార్డు మాజీ కౌన్సిలర్ పి. రాములు నేత శుక్రవారం సందర్శి ంచి. . అధికారుల పనితీరును పర్యవేక్షించారు. అనంతరం తాను కూడా కంటి పరీక్షలు చేయి ంచుకున్నారు.18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇక్కడ ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా కంటి అద్దాలు కూడా ఇస్తారన్నారు. ఎవరికైనా కంటి ఆపరేషన్లు కావాల్సి వస్తే వారికి సమ యంతో కూడిన సర్టిఫికెట్లు ఇచ్చి సమయపాలనతో ఆపరేషన్లు కూడా చేయిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బి.బి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు బీఆర్ఎస్ నాయకులు వై.తులసీదాస్ గుప్తా, జి.విజయకుమార్, 11వ వార్డ్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ వెంకట్ సాగర్, వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జయప్రకాష్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్ జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు స్థానిక బసవేశ్వర ఆలయంలో సంగారెడ్డి జిల్లా వీర సేవా లింగా యత్ సమాజం అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన్ను శాలువా పూలదండలతో సన్మానించి జన్మదిన కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాబు పాటిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లి నర్సింలు, జిల్లా జడ్పీ ఫోరం అధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, రాష్ట్ర నాయకులు పల్వట్ల జగదీశ్వర్, సుల గంటి సిద్దేశ్వర,శీల మల్లన్న, కంది సర్పంచ్ బుగ్గన గారి విమల వీరేశం, గంధిగా రాజు, చంద్ర కాంత్, యువజన విభాగం అధ్యక్షులు బుగ్గన గారి మల్లిక ర్జున్, ప్రధాన కార్యదర్శి రవికుమార్,శివరాజ్ పాటిల్, నాగరాజ్ పాల్గొన్నారు.

## దేవునిపల్లిలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని దేవునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఆత్మ చైర్మన్ రామ్ సింగ్‌లు శుక్రవారం ప్రారంభి ంచారు. అనంతరం రిజిస్ట్రేషన్ మరియు కంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించి.. పలువురికి కండ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా.. అవసరమైన వారికి ఉచి తంగా కండ్లద్దాలను కూడా అందజేస్తారన్నారు. 18 ఏండ్ల నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ సులోచన భూపాల్, ఎంపీపీ తనయులు జలంధర్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి నాందేవ్, ఆర్థమాట్రిస్ట్ ప్రవీణ్ కుమార్, ఏఎన్ఎం సవిత, పిహెచ్ సిడిఈఓ అంజయ్య క్యాంపు డీఈవో సంగమేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర చేనేత సహకార సంఘం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలను పట్టణ యూత్ ప్రెసిడెంట్ బిట్ల ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు చింత సాయినాథ్, కొత్త గొల్ల సోమశేఖర్ యాదవ్, కోట రాజేష్, హరీష్, సాయి, ప్రవీణ్ యాదవ్, మండలానికి చెందిన పలువురు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాలు అందజేత



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జుమ్మా మసీదులో మైనార్టీ సోదరులకు రంజాన్ కానుక తోఫాలను ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పీటీసీ రాఘవరెడ్డి, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవరావు పాటిల్‌లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగా రంజాన్ సందర్భంగా ముస్లింలకు రంజాన్ తోఫాలను క్రిస్టమస్ సందర్భంగా క్రైస్తవులకు దుస్తుల పంపిణీ, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలను ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్య క్షుడు యాదవరావు పాటిల్, సందీప్ సెట్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాబు, మైనారిటీ సోదరులు జబ్బార్, మక్సుద్, వసీం, ప్రవీణ్ గౌడ్, అల్తాఫ్, గని సాబ్, సబరాలి, బీఆర్ఎస్ యూత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు కూలీలు.. నేడు యజమానులు

- ఇదే దళిత బంధు గొప్పతనం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం వారి జీవితాలలో నూతన శకనానికి నాంది పలుకుతుందని ఒకప్పుడు కూలీలుగా పని చేసిన వారే నేడు యజమానులుగా పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని పటాన్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పటాన్ చెరు మండలం బచ్చు గూడెం గ్రామానికి చెందిన ఆరుగురు దళిత బంధు పథకం లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే యూనిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా మూడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి వంద మంది లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువైన యూనిట్లు అందించడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖల అధికారులతో వారు ఎంపిక చేసుకున్న యూనిట్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు మూడు నెలలకు ఒకసారి వాటి ప్రగతి పై సమీక్షలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. యూనిట్లు పొందిన లబ్ధిదారులందరూ విజయవంతంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. త్వరలోనే మరిన్ని యూనిట్లు మంజూరు కానున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుమతి రామచందర్, ఎంపీటీసీ బిక్షపతి, ఎంపీడీవో బన్సీలాల్, నాయకులు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జిన్నారం

వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన జిన్నారంలో కొనసాగుతున్న ఐ కె పి వివోఏల దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐకేపీ వీవోఏ లు చేపట్టిన సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రభుత్వం వెనువెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తూ 26 వేల రూపాయలు కనీస వేతనాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు వడ్డె క్రిష్ణ, సోలక్ పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు,కె ఎస్ జి యువసేన ప్రతినిధులు, ఐకెపి వివో ఏ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## పంపిణీలో నిర్లక్ష్యం.. మూలకుపడ్డ బతుకమ్మ చీరలు



నవతెలంగాణ-హత్నూర

తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా అక్టోబర్ నెలలో పంచాల్సిన బతుకమ్మ చీరలు హత్నూర మండలం బొర్పట్ల పంచాయతీలో రెండు బస్తాల్లో సుమారు 200 పైగా చీరలు మూలన పడి ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో ఆడపడుచులకు పంచాల్సిన చీరలు పంచకపోవడంతో ఎవరికి కాకుండా ఉన్నాయి. బోరుపట్ల గ్రామంలో పూర్తిస్థాయిలో బతుకమ్మ చీరలు పంపిణీ అయినప్పటికీ.. పక్క గ్రామాల్లో పూర్తిస్థాయిలో అందకపో వడం పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలూ ఉన్నాయి. అయితే అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ చీరలు మూలకు పడ్డాయని పలువురు ఆరోపిస్తున్నారు. సదరు అధికారులపై, ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ విషయమై ఎంపీడీవో శారదా దేవిని, పంచాయతీ కార్యదర్శి రాకేష్ కుమార్‌ను వివరణ కోరగా.. గ్రామంలో పూర్తిస్థాయిలో బతుకమ్మ చీరల పంపిణీ జరిగిందని.. మిగిలిన బతుకమ్మ చీరల విషయమై తమకు తెలియదన్నారు.

## ఘనంగా జడ్పీ వైస్ చైర్మెన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని శివనగర్ గ్రామంలో సంగారెడ్డి జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్, జిన్నారం జడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత కుంచాల ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కుంచాల ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. మరికొందరు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనగర్ గ్రామస్తులు, కుటుంబ సభ్యుల మధ్యన నిర్వహించిన వేడుకల్లో కేకులు కట్ చేయడం, సంబరాలు జరుపుకోవడం, అభిమానుల ఆత్మీయుల ప్రజాప్రతినిధుల అన్ని వర్గాల కోలాహలం మధ్య ఆయన జన్మదిన వేడుకలు సందడి సందడిగా జరిగాయి. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ పేరుపేరునా ఆత్మీయంగా పలకరిస్తూ చిరునవ్వులతో కృతజ్ఞతలు తెలిపారు.

**స్పెషల్ సాంగ్ సిడి ఆవిష్కరించిన ప్రభాకర్..**

జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అభిమానులు నాయకులు, కళాకారుల కోలాహలం మధ్యన ప్రత్యేకంగా రూపొందించిన ఓ పాటల సిడిని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ఆవిష్కరించారు.



## నందికంది సర్పంచ్ ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నందికంది సర్పంచ్ కుందేన రాజు ఆధ్వర్యం లో రాష్ట్ర చేనేత సహకార సంఘం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక ఓ హోటల్ లో సదాశివపేట ప్రింట్ మీడియా అసోసియేషన్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ప్రభాకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్ పాల్గొన్నారు. వీరితోపాటు ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశం గౌడ్, నాయకులు బషీర్, విశ్వనాథం, శ్రీశైలం, వొగ్గు గణేష్, బిట్లం రాజు, శేఖర్, వెంకట్, వెంకటేశం, వీరేశం, మల్లేశం, పుమ్మర్ ఫరూక్, నంధికంది ఉపసర్పంచ్ సునీల్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆనందం పాల్గొన్నారు.




## అమీన్‌పూర్‌లోనే ఇక తపాలా సేవలు

నవతెలంగాణ-అమీన్‌పూర్

నూతనంగా ఏర్పడిన అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం తపాలా కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ఏర్పాటుచేసిన తపాలా శాఖ బ్రాంచ్ కార్యాలయాన్ని శాఖ ఉన్నత అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ టి.పి.ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 24 వార్డులతో విస్తరించి ఉన్న మున్సిపల్ పరిధిలో తపాలా శాఖ కార్యాలయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. తపాలా సేవల వినియోగం కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేదన్నారు. నూతన తపాలా కార్యాలయం ఏర్పాటుతో ప్రజల చెంతకే తపాలా సేవలు అందుబాటులోకి వచ్చా యన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తపాలా శాఖ ఉన్నతాధికారులు శ్రీలత, నరేందర్ రెడ్డి, రెండో వార్డు కౌన్సిలర్ కృష్ణ, సీనియర్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని సాదుల్ల నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకట నర్సింలు, హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లోకనాథం, తెలంగాణ ప్రొఫెసర్ టీచర్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు రవీందర్‌లు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు సృజనాత్మకతను వెలికితీసి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ మంచి భవిష్యత్తు అందించడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. వార్షికోత్సవానికి సహకరించిన గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని మంత్రముగ్దుల్ని చేశాయి ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్,ప్రభు గౌడ్, సాయి, విద్య కమిటీ చైర్మన్ మల్లేశం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుంభమేళాకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎండ నుంచి రక్షణగా చల్లటి పందిళ్లు..
- 24 నుంచి మే 5 వరకు గరుడ కుంభమేళా







నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ఉత్సవ పుణ్యక్షేత్రమైన రాఘవపూర్ - ఉన్నాపూర్ శివారులో గల మంజీరా నది తీరాన గల సరస్వతి పంచవటి ఆలయంలో ఈనెల 24 నుంచి మే 5 తేదీ వరకు 12 రోజులపాటు జరగనున్న మంజీరా గరుడ గంగా కుంభమేళా కు నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎండ నుంచి రక్షణగా చల్లటి పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఎంపీడీవో, పోలీస్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఇక్కడి పనులు పర్యవేక్షిస్తున్నారు. స్నానపు ఘట్టాలు, షవర్లు, తాగునీరు సౌకర్యం, పారిశుద్యం, బి.టి రోడ్డు సౌకర్యం లాంటి పనులను పరిశీలిస్తున్నారు. తాసిల్దార్ అంటోని, సాబేర్ హుస్సేన్ మండల అధికారుల పర్యవేక్షణలో ఈ పనులు జోరుగా జరుగుతున్నాయి. ఈ మేళాలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నుంచి 300 మంది సిబ్బందిని నియమిస్తున్నట్టు ఎంపిడిఓ వెంకట్ రెడ్డి తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా జహీరాబాద్ డీఎస్పి రఘు, జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ నుంచి నాగ సాధువులు భక్తులు, ప్రజలు లక్షలాది సంఖ్యలో వస్తారని . ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా తెలిపారు. పుణ్యక్షేత్రంలో కుంభమేళకు తెలంగాణ వైద్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ఈనెల 28న రానున్నట్టు సమాచారం.



## మృతుల కుటుంబాలకు జెడ్పీటీసీ, ఆత్మ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కల్హేర్ జెడ్పిటిసి నరసింహారెడ్డి నియోజకవర్గ ఆత్మ చైర్మన్ రామ్ సింగ్, ఎంపీపీ తనయుడు జలంధర్‌తో కలిసి శుక్రవారం మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెల్సుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కిష్టయ్య, బల్లె భూమయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

## గురుకుల సెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి



**నవతెలంగాణ-కౌడిపల్లి**

కౌడిపల్లి మండలం తునికిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించబోయే ఐదవ తరగతి గురుకుల సెట్ ఎగ్జామ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు. 400 మంది విద్యార్థులు ఈ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌కు హాజరు కాబోతున్నట్లు ఎంట్రన్స్ ఎగ్జామ్ ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని వారికి కావలసిన అన్ని ఏర్పాట్లు శానిటేషన్, రూమ్ అలాట్మెంట్, వాటర్ ఫెసిలిటీస్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. సకాలంలో విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ ఆర్థిక సాయం



**నవతెలంగాణ-నర్సాపూర్**

శివంపేట మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబాలకు శుక్రవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సహాయం అందజేశారు. గంగాయిపల్లి గ్రామానికి చెందిన తలారి నరసింహులు, తలారి పోచయ్యలు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5 వేల నగదు. నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. అదే గ్రామానికి చెందిన సాయిలు కరెంట్ షాక్ తో రెండు చేతులు కోల్పోవడంతో అతడిని పరామర్శించి రూ.5 వేల నగదు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు పవన్ కుమార్, నర్సింలు, సదానందం, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సభ



**నవతెలంగాణ-నిజాంపేట**

2022-23 సంవత్సరానికి చెందిన నిజాంపేట మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 4వ తరగతి విద్యార్థులు 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ప్రభాకర్ మాట్లాడుతూ 2022 - 2023 సం. నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఇంతియాజ్ భాను బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించారు. 3 సంవత్సరాల నుంచి పాఠశాల బాగోగులను శ్రద్ధ వహించి చక్కదిద్దిన చైర్మన్ "బక్కోళ్ల బాగుల "ను కూడా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.అరుణ వినయ్ కుమార్, చైతన్య ,శ్వేత, పావని, సోని, వినోద్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలు

**నవతెలంగాణ-నంగునూరు**

ఓపెన్ స్కూలు విద్య విధానంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశం చేసి పరీక్ష ఫీజు చెల్లించిన వారికి ఈ నెల 25 నుంచి మే 5 వ తేది వరకు ప్రధాన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ పరీక్షలు రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. నంగునూరు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో ప్రవేశం పొంది పరీక్ష రుసుము చెల్లింపు చేసిన వారు నంగునూరు ఉన్నత పాఠశాల నుంచి హాల్ టికెట్లు పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9912959850 ఫోన్లో సంప్రదించాలన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారమందించాలని వినతి



**నవతెలంగాణ-బెజ్జంకి**

గత కొద్ది నేలల క్రితం కురిసిన అకాల వర్షాల వల్ల పంటలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని. .రైతులకు పంట నష్టపరిహారమందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్టీఐ చైర్మన్ శానగొండ శ్రవణ్ అద్వర్యంలో శుక్రవారం ఏఓ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,డీవీ రావు,కిసాన్ సెల్ అధ్యక్షుడు ఐలేని శ్రీనివాస్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకటి రాములు,మాజీ యువజన మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,గూడెం గ్రామ అధ్యక్షులు బోనాల ఐలయ్య, గూడెల్లి లక్మన్ పాల్గొన్నారు.

# ప్రతి అభివృద్ధిలో కేసీఆర్ కనిపిస్తారు

- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



**నవతెలంగాణ-గజ్వేల్**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కనిపిస్తారని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులలో ముఖ్యమంత్రి కేసీఆర్ తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి, అంతేకాకుండా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి ఒక మోడల్‌గా జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ నియోజకవర్గంగా గజ్వేల్ కు పేరు వచ్చిందని ఆయన తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు సార్లు ఇక్కడ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది అభివృద్ధి చేసి చూపించారని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి, మున్సిపాలిటీకి ఎలాంటి నిధులకు కొరత లేదని అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నమన్నారు. ఒకే రోజు ఇన్ని అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం శుభదినం అన్నారు. గజ్వేల్ పట్టణంలో కోటి యాభై లక్షలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్లో భూసార పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇక్కడ రైతులు భూమికి అనుగుణంగా పంటలు సాగు చేసుకునేందుకు పరీక్షల ద్వారా ఎంతో నయం జరుగుతుందన్నారు. బీసీల సంక్షేమం కోసం బీసీ కమిషన్ అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమం కోసం గజ్వేల్ లో ప్రారంభించుకున్నామని ఆయన అన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ప్రతి గ్రామంలో ప్రతి మండల కేంద్రంలో మైనార్టీ స్మశాన వాటిక సంబంధించిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో వై జంక్షన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే అంబేద్కర్, జగ్జీవన్ రావు చౌరస్తాలు సుందరీకరణతో పాటు జంక్షన్లు ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే ముట్రాజ్ పల్లి, ఇంద్ర పార్క్ చౌరస్తాలో సుందరీకరణం పనులు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా సంగాపూర్ కమాన్ నుండి ఐఓసీ భవనం వరకు బటర్ఫ్లై లైట్లు వెలిగించుకున్నామన్నారు. తూప్రాన్ రోడ్లో వైద్యం నుండి సంగుపల్లి వరకు బట్టల ఫైట్లు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా గజ్వేల్ పట్టణం వెలుగు కాంతులుగా మారిందన్నారు. అభివృద్ధి కేవలం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, నర్సింగరావు,అంబేద్కర్ సంఘం నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గౌరవించేలా ముస్లింలకు కేసీఆర్ పెద్దపీట

- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు.



**నవతెలంగాణ -గజ్వేల్**

దేశం గురించిన ముస్లింలకు తెలంగాణలో పెద్దపీట వేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం రంజాన్ పండుగ పర్వదినంలో భాగంగా ఏర్పాటుచేసిన గజ్వేల్ మదీనా మజీద్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో నివసిస్తున్న ముస్లిం మైనార్టీలకు అన్ని సౌకర్యాలతో పాటు గురుకుల పాఠశాలను, షాదిఖానలు, షాద్ ముబారక్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో మసీదులకు అభివృద్ధికి కృషి చేస్తున్నమన్నారు. స్థలాలు ఉన్నచోట అంతట కబ్రా స్థానం(స్మశాన వాటిక) కూడా ఏర్పాటుచేసి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో ముస్లిం సోదరులకు ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముస్లిం మైనార్టీలు మరింత దీవించి 2023 ఎన్నికల్లో మళ్లీ అధికారం తెచ్చేలా సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్,, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, జెడ్పిటిసి మల్లేశం, మైనార్టీ నాయకులు మతిన్, విరాసత్, హైమత్, ఉమర్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**నవతెలంగాణ-మెదక్ రూరల్**

పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగించారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరని.రాష్ట్రానికి ప్రత్యేకమైన గంగ జమునా తెహజీబ్ మరింతగా పరిఢవిల్లాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలను సమదృష్టితో చూస్తున్నారని, రంజాన్ పండుగను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతున్నామని తెలిపారు.

**నవతెలంగాణ మెదక్ రూరల్**





పవిత్ర రంజాన్ మాసం ముగిసిన శుభవేళ ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింలు అందరు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారని, రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మార్పు చెందుతారన్నారు. ఈ మాసంలో ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడుతుందని అన్నారు. సర్వ మానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతృత్వాన్ని అలవరచే రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని, పండుగను కుటుంబ సభ్యుల మధ్య నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

## 25 నుంచి ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలు

**నవతెలంగాణ-నంగునూరు**

ఓపెన్ స్కూలు విద్య విధానంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశం చేసి పరీక్ష ఫీజు చెల్లించిన వారికి ఈ నెల 25 నుంచి మే 5 వ తేది వరకు ప్రధాన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ పరీక్షలు రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. నంగునూరు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో ప్రవేశం పొంది పరీక్ష రుసుము చెల్లింపు చేసిన వారు నంగునూరు ఉన్నత పాఠశాల నుంచి హాల్ టికెట్లు పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9912959850 ఫోన్లో సంప్రదించాలన్నారు.

## 23 న 5వ తరగతి ప్రవేశ పరీక్ష

**నవతెలంగాణ-చేర్యాల**

సిద్దిపేట జిల్లాలోని తెలంగాణ సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ, సాధారణ, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల్లో 5 వ తరగతి ప్రవేశానికి ఈ నెల 23 ఆదివారం ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పరీక్ష (విటీజి) (సీఈటీ) 2023 నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి, చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్ బాబు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని చేర్యాల, హుస్నాబాద్, మిట్టపల్లి, తొగుట, ఎన్సాన్‌పల్లి లోని గురుకుల విద్యాలయాల్లో నిర్వహించే పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం 2044 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. వెబ్సైట్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష ఉంటుందని అభ్యర్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**నవతెలంగాణ -కొండపాక**

మండల పరిధిలోని మర్పడగ గ్రామానికి చెందిన బడే నాగరాజు గత కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న సోనాలిక ట్రాక్టర్ డీలర్ పాశం వేమారెడ్డి పాపిరెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ డైరెక్టర్ సెల్ బాలానర్సయ్య మెరుగు చంద్రం పల్లిపాట రవి బడే మల్లయ్య బడే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23న నూతన అలయన్స్ క్లబ్ జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**నవతెలంగాణ - సిద్దిపేట**

అలయన్స్ క్లబ్ నూతన జిల్లా 9వ కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైశ్య భవన్ లో ఉంటుందని, జిల్లా గవర్నర్‌గా సోమ వనజ ప్రమాణ స్వీకారం చేయనున్నారని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ఇప్పటివరకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. నిరుపేదలకు వివాహాలు ఉచితంగా చేసిందని, కుట్టుమిషన్లు, పుస్తె మట్టెల పంపిణీ , నేత్రదానం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అలయన్స్ క్లబ్ ఫౌండర్ తిరుపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ నూతన కమిటీ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయన్స్ క్లబ్ ప్రతినిధులు సత్యనారాయణ, శివకుమార్, అంజయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## గుండారంలో రూ.2 వేల దొంగనోటు కలకలం?

**నవతెలంగాణ-బెజ్జంకి:** రూ.2 వేలు నగదున్నాయి..ఫోన్ పే చేయమని యువకుడు విజ్ఞప్తి చేయడంతో నమ్మకంతో కిరాణ దుకాణం నిర్వహకుడు నగదు బదిలీ చేశాడు. రూ.2 వేల నగదును కిరాణ దుకాణ నిర్వహకుడు తన బ్యాంక్ ఖాతాలో జమ చేసుకునేందుకు వేళ్లగా బ్యాంక్ అధికారులు దొంగ నోటని గుర్తించారు. దీంతో బాధితుడు ఒక్కసారిగా కంగుతిన్నాడు. ఈ సంఘటన మండల పరిదిలోని గుండారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు యువకుడిని పిలిపించి దొంగ నోటును యథావిదిగా అందజేశాడు. మళ్లీ యువకుడికి ఇచ్చిన వారికి రూ.2 వేల దొంగ నోటును అందజేసినట్టు సమాచారం. సంబధిత అధికారులు విచారణ చేపట్టి మండలంలో చలామణి అవుతున్న దొంగ నోట్లను ఆరికట్టాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

## అంగన్ వాడీ కేంద్రాలలో వార్షికోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-మర్కుక్**

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గల 1,2 అంగన్ వాడీ కేంద్రాలలో సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రం 2లో వార్షికోత్సవ వేడుకలు టీచర్లు స్వప్న, రాణిల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామిలు హాజరై అంగన్‌వాడీల పనితీరు, విద్యార్థుల ప్రతిభను చూచి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అంగన్‌వాడీలలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలలో చేరేందుకు ర్యాంకు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాణి స్వప్న, అయా బొమ్మని లలిత, సత్తమ్మ, విద్యార్థుల తల్లులు, తదితరులున్నారు.

## 25 వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవం



**నవ తెలంగాణ మిరు దొడ్డి**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నెలవుగా ఆలయాలు విరాజిల్లుతున్నాయని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 25 వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవ ( సిద్ధ హోమం) ఆహ్వాన పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలేటి ఫణీంద్ర శర్మ వైదిక నిర్వాహణలో ఈ నెల 23న గణపతి పూజ పుణ్యాహవాచనము పంచగవ్య ప్రాసన ఆవాహిక దేవత పూజ అగ్ని ప్రతిష్ట దేవతా హోమములు పోచమ్మ బోనాలు, గంగకు పోవుట పుట్టకు ధ్వని పోయుట 24న ఆవాహిక దేవతా పూజలు, పంచసూక్త హోమములు, లక్ష్మీ హోమం, రుద్ర హోమం, ఎల్లమ్మ బోనాలు, 25న ఆవాహిక దేవతా పూజలు, బలి హరణము, శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మూర్తుల కల్యాణోత్సవము, మహా మంగళహారతి, ఓడి బియ్యం సమర్పణ, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక ఐక్యత భావానికి పండుగలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుక అందజేసిన కౌన్సిలర్



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడో,నాల్గవ వార్డులో శుక్రవారం స్థానిక వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబలా అర్చన శివకుమార్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా ఆశీర్వాదంతో అందరు బాగుండాలని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీ సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడలేని విధంగా అందజేస్తున్నారన్నారు. వారి మన్నన పొందుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు అధ్యక్షుడు శ్రీరామ్ మల్లేశం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కదుల్లాఎల్లేషం, ప్రజ్ఞాపూర్ మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి. ఖాజా మొయినుద్దీన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎలా వెంకటేశం, మూడో వార్డు మైనార్టీ అధ్యక్షుడు. ఎండి నజీర్, మైనార్టీ నాయకుడు షరీఫ్, ప్రచార కార్యదర్శి. షరీఫ్, కాసిం, షాబుద్దీన్, చిన్న కాసిం, ఎండి సాజిద్, అజాస్, సలీం, అంజాద్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ సృజనాత్మకత ఆవిష్కరణ దినోత్సవం

**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రపంచ సృజనాత్మకత ఆవిష్కరణ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపా ల్ ప్రొ. పి. వి. ఉమాశశి ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం కాలేజీలో డెవలప్మెంట్ సెల్, వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నవకల్పనల ఆవశ్యకత ఆధునిక కాలంలో ఎదుర్కొంటున్న వ్యవసాయ, పర్యావరణ, సాంకేతిక సమస్యల గురించి తెలిపారు. వాటిని పరిష్కరించుటకు కనుగొనాల్సిన నూతన ఆవిష్కరణ గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా టి. యస్. ఐ. సి వారు నిర్వహించిన జూమ్ మీటింగ్ లో సుమారు 100 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. అదే విధంగా డిజైన్ చాలంజస్ పేరున నిర్వహించిన పోటీలో విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని తెల్ల కాగితాలతో రంగుల కాగితాలతో నూతన ఆవిష్కరణలు చేశారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఏ విధంగా పరిష్కారం చూపిస్తాయో వివరించారు.ఈ కార్యక్రమంలో ఇ. డి. సి కన్వీనర్ శ్రీమతి



సరోజన, కామర్స్ డిపార్ట్మెంట్ ఇంచార్జి డా.బాలచంద్రం, వైస్ ప్రిన్సిపాల్ శర్వాణి , మృణాళిని, కనకరాజు, నీలిమ, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పైసా ఖర్చు లేకుండా కంటి వెలుగు పథకం







**నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్**

పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు చేసి దృష్టి లోప నివారణ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పతాకాన్ని ప్రవేశపెట్టారని సుడా చెర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్,వెంకటాపురం గ్రామంలో ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు ,జడ్పీటీసీ శ్రీవారి గౌడ్‌తో కలిసి కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది కన్ను కాబట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా దేశంలోనే అతి పెద్ద పథకం కంటి వెలుగు అన్నారు. మన ఇంటి వద్దకే వచ్చి కంటి పరీక్షలు చేసి అవసరమైతే ఆపరేషన్లకు కూడా ఉచితంగానే చేస్తారని అన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ మల్లయ్య ఎంపీటీసీ ఎర్ర ఎల్లం, ఎంపిడిఓ సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, నాయకులు కనకయ్య, ప్రభాకర్, ఎల్లం,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ- గజ్వేల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెండో విడత కంటి వెలుగు ప్రతి ఒక్కరికి అవసరమని, కార్యక్రమాన్ని శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులో నాగార్జున జూనియర్ కాలేజ్ వద్ద గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న.రాజమౌళి గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఒక మంచి సంకల్పంతో చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ షహనాజ్ సమీర్, వార్డ్ ప్రెసిడెంట్ అఖిల్, ఏఈ శ్రీధర్ రెడ్డి, వార్డ్ ప్రజలు, మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్ల, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

**నవతెలంగాణ-బెజ్జంకి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని మండల పరిధిలోని పెరుకబండ గ్రామంలో ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, సర్పంచ్ కర్రావుల సరోజన, ఎంపీటీసీ ఎలుక లత కలిసి శుక్రవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిభిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపీడీఓ రాము గ్రామస్తులకు సూచించారు.ఎంపీఓ విష్ణు వర్దన్, ఉప సర్పంచ్ కొంపల్లి బాబు,వార్డ్ సభ్యులు,వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు హాజరయ్యారు.

## విశ్వకర్మల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



**నవతెలంగాణ-కోహెడ**

హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్వహించనున్న విశ్వకర్మల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంతాచారిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక కులాలకు అనేక రకాలుగా ఆర్థిక సాయం అందించి విశ్వకర్మలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం కార్పెంటర్ వెల్డింగ్ వర్క్స్, డేటింగ్ వర్క్, కార్వింగ్ వర్క్ చేస్తున్నటువంటి కార్మికులకు ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. అలాగే విశ్వకర్మ వృత్తులన్నింటిని కుటీర పరిశ్రమలుగా గుర్తించి ఫోర్త్ కేటగిరి విద్యుత్‌ను 20హెచ్‌పీల వరకు అమలు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి నియోజకవర్గంలో నిర్వహించనున్న సభను విజయవంతం చెసేందుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, దుగోడ మిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకరాచారి, రేవోజు రాజమౌళి, తిప్పారపు నరసింహాచారి, విశ్వనాథం యాదగిరి, ఆరోజు మహేంద్రాచారి, రేవోజు రవి, రేవోజు లక్ష్మినారాయణ, ఉల్లెంగుల నరేష్, రవి, తిప్పారపు స్వామి, వనపర్తి సత్యం, శ్రీనివాస్, ఉల్లెంగుల సదానందం, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఎగ్గోజు సుదర్శనచారి, కో కన్వీనర్ కొత్తపల్లి శ్రీకాంతాచారి, ఆర్గనైజర్ నాగభూషణాచారి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**నవతెలంగాణ-సంగారెడ్డి**

పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలము ఫసల్వాది గ్రామంలోని ముస్లిం నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను ఫౌండేషన్ సభ్యురాలు రమ్య పంపిణీ చేశారు. పిఎంకె సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత



**నవతెలంగాణ-కోహెడ**

మండలంలోని కూరెళ్ళ గ్రామంలో పుట్టినింటి రేణుక ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి కోహెడ సాయిక్రిష్ణ హాస్పిటల్ మెనేజ్‌మెంట్ కనకండ్ల శ్రీనివాస్ మానసల ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 5 వేల పదహారులను గౌడ సంఘం సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి ముందుకు రావడం పట్ల గౌడ సంఘం, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు జాగిరి పర్శరాములు, పొన్నం రాయలింగం, సంఘ సభ్యులు జాగిరి వెంకన్న, రవి, మహేందర్, సాయి, రాజు, పొన్నం ఐలయ్య, కుడాల వెంకన్న, పొన్నాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తా



**నవ తెలంగాణ హైవే ఘనపూర్**

గ్రామాల్లో పని చేసే పంచాయతీ జూనియర్ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ 2019 సంవత్స రములో పోటీ పరీక్ష ద్వారా నియామకమై నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేశామని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డిని జూనియర్ పంచాయతీ కార్య దర్శుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలిశారు. మండల పరిధిలోని కూచన్ పల్లి వ్యవసాయ క్షేత్రంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రకారం మొదటగా మూడేళ్లకే రెగ్యులరేషన్ చేస్తామని, ఒక సంవత్సరం పెంచినప్పటికీ తాము అందరము ముఖ్యమంత్రి ఆజ్ఞ శిరసా వహించి కష్టపడి పని పనిచేయడంతో గ్రామపంచాయతీల పరిపాలన మెరుగుపడిందని తెలిపారు. గ్రామపంచాయతీలకు జాతీయ అవార్డులు రావడంలో తమ పాత్ర కూడా ఉందని పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్సీ విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులతో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల కు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాసాయిపేట కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీశైలం, నారాయణ, నాగరాజు, శ్యామల, నాగరాణి, లిఖిత, తదితర జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు ఉన్నారు.

## కొనసాగుతున్న రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు



**నవతెలంగాణ-మర్కుక్**

మర్కుక్ మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం వైశాఖ మాసం మొదలుకొని శుద్ధ పాడ్యమి పంచమి వరకు నిర్వహించే గోదారంగనాథుల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు శుక్రవారం విష్ణుసహస్రనామ పారాయణం, బ్రహ్మోత్సవ ఆరంభం, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహ వాచనము, రక్షా బంధనం, రుత్విగ్వరణము, అంకురారోపణం ,దేవతాహ్వానం , ఆరగింపు , తీర్థప్రసాద గోష్ఠి మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు ఆలయ చైర్మన్ తుప్పతి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి రాజన్నగారి సుధాకర్ రెడ్డి, కోశాధికారి మొర్సు కరుణాకర్ రెడ్డి, శివలింగం, సుర్వి బాలనర్సయ్య, మహేశ్ రెడ్డి, మొర్సు భాస్కర్ రెడ్డి,గుండా శ్రీనివాస్ గుప్త,టి.రమేష్ గుప్త,కుమార్ గుప్త,సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పుట్ట రవి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు తదితరులున్నారు.

## ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




- చిన్న చిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దు
- కనువిప్పు కార్యక్రమంలో ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి

**నవతెలంగాణ-తొగుట**

చిన్న చిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాను సారం కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని చిన్న భిన్నం చేస్తుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. పరిష్కారం కాని సమయంలో పోలీస్ స్టేషన్‌కు రావాలని పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఆవేశంలో చేసే పనులతో అనర్ధాలు జరుగుతాయని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే స్పందించ కూడదన్నారు.వారు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. బ్యాంకు డీటెయిల్, ఆధార్,పాన్ కార్డు వివరాలు ఎవరికీ తెలుపవద్దని అన్నారు.సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,112 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఎల్ఈడి స్క్రీన్ వీడియో, ఆడియో ద్వారా ప్రజలకు అవ గాహన కల్పించారు. మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమా దాలు, సామాజిక రుగ్మతల గురించి వివరించారు. ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ము తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712663100 సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంటాయని వారికి నగదు పారితోషికం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటవ్వ,ఉప సర్పంచ్ రాజిరెడ్డి,ఎంపిటిసి శరత్ బాబు,ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది కళాబృందం సిబ్బంది బాల్ నర్స్,రాజు, రవీందర్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కంటి వెలుగు కార్యక్రమం



**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు మండలంలోని బద్దిపడగ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ముగిసిన సందర్భంగా శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల కొండల్ రెడ్డి, ఉపసర్పంచ్ రేపాక రాజేందర్ ఎంపీటీసీ సభ్యులు ఎడ్ల జ్యోస్న నర్సింహ్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు సందబోయిన రమేష్, వడ్లూరి బాబు, గద్ద అరుణ అశోక్, భూక్యా లక్ష్మీ చందర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుద్దాల రాములు, బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ తప్పేట పర్శరాములు, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ బట్ల, ఆప్తమాలజీ సాదక్ అలీ, సూపర్ వైజర్ వెంకటరమణ, ఏఎన్ఎంలు దేవమని, సరస్వతి, డీఈవో ప్రవీణ్, ఆశా వర్కర్లు సంగీత, విజయ, అనిత, మమత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె సోయగం.. పట్టణ పరవశం

- కోమటి చెరువు ప్రాంతంలో ..బై పాస్ రోడ్డులో రూ.25 కోట్ల తో శిల్పారామం
- నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి హరీష్ రావు



**నవతెలంగాణ-సిద్దిపేట**

సిద్దిపేట ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు వేదిక నిలుస్తుంది. మంత్రి హరీశ్ రావు కృషితో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా విరజిల్లుతుంది. సిద్దిపేట ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందిన కోమటి చెరువు మరో కొత్త కళను సంతరించుకోనుంది. మంత్రి కృషితో హైదరాబాద్ ఉప్పల్, హైటెక్ సిటీ వద్ద ఉండే ఆ తరహాలో అందుకు దీటుగా శిల్పారామం, శిల్పకళావేదిక సిద్దిపేటలో ఏర్పాటు కానుంది. రూ.25 కోట్లతో కోమటి చెరువు నెక్లెస్ రింగ్ రోడ్డులో బై పాస్ రోడ్డులో సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా.. వృత్తి నైపుణ్య జీవన విధానాలను తెలిసేలా అద్భుతమైన శిల్పారామం మన సిద్దిపేటలో నిర్మాణంను శనివారం మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

### పర్యాటకులను ఆకట్టుకునే ఆటలు..

### 21 రకాల సౌకర్యాలు..

ఈ శిల్పారామంలో హైదరాబాద్ దీటుగా సౌకర్యాలు ఏర్పాటు కానున్నాయి. పర్యాటక శోభ, సంస్కృతి సంప్రదాయంతో పాటు ఆకట్టుకునే ఆటలు వచ్చే ప్రజలకు పర్యాటకులకు ఎంతో ఆకర్షించనున్నాయి. ఇందులో వాటర్ ఫౌంటెన్, ఫుడ్ కోర్ట్, బజార్ స్టాల్స్, రాక్ గార్డెన్, బంకెట్ హల్,గో కార్టింగ్ , చిల్డర్స్ ప్లే ఏరియా, స్క్యాల్పటర్స్ , గజేబో, కిడ్స్ పుల్ ఏరియా, కాటేజస్, డెక్, స్విమ్మింగ్ పుల్, బంపర్ కార్స్, జోరబింగ్ , ఫిష్ ప, గల్ఫ్ కోర్ట్, బ్యాడ్మింటన్ కోర్ట్, వాలి బాల్ కోర్ట్, కబడ్డీ కోర్ట్, ఆర్టిఫిషయల్ బీచ్ ఇలా 21 సౌకర్యాలు పెద్దలు, పిల్లలు ఆటలు అడుకొనే గొప్ప వేదికగా సిద్దిపేట ప్రజల ముందుకు రానుంది.

### మినీ బీచ్‌గా కోమటి చెరువు

కోమటి చెరువు బైపాస్ రోడ్డులో మినీ బీచ్ ఏర్పాటు కానుంది. సిద్దిపేట కోమటి చెరువు చుట్టూ మణిహారంగా నెక్లస్ రోడ్డు పూర్తి స్థాయిలో చుట్టూ కానుంది. ఈ నేపథ్యంలో బై రోడ్డులో ఆర్టిఫిషయల్ మినీ బీచ్ కోమటి చెరువు వద్ద ఏర్పాటు కానుంది. ఇక సిద్దిపేట ప్రజలు వైజాగ్ లాంటి ప్రాంతల వద్ద ఉండే బీచ్‌ల వద్దకు కాకుండా సిద్దిపేట లోనే వెళ్లే విధంగా మంత్రి ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నారు.

### 1500 మంది కూర్చునే అద్భుతమైన కళా వేదిక

కోమటి చెరువు ప్రాంతంలో నిర్మించే శిల్పారామంలో సిద్దిపేట శిల్పకళావేధికగా 1500 మంది కూర్చునే సిట్టింగ్‌తో పెద్ద ఆడిటోరియం ఏర్పాటు కానుంది. ఇందులో సాంస్కృతిక కార్యక్రమాలు, వివాహాది శుభకార్యాలు పలు కార్యక్రమాలకు వేదిక కానుంది. ఇప్పటికే సిద్దిపేటలో 1000 మంది కూర్చునే ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, విపంచి కళానిలయంతో పాటు మరో వేదికగా శిల్పకళావేదిక నిర్మాణం కానుంది.

### శిల్పారామాన్ని తప్పక సందర్శించేలా ..

భారతదేశంలో ఉన్న అన్ని రకాల సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవాలంటే శిల్పారామాన్ని తప్పక సందర్శించేలా, ఇక్కడ హస్తకళలు, సాంస్కృతిక ప్రదర్శించబడతాయి. ప్రఖ్యాతి గాంచిన కళలు, హస్తకళా వస్తువుల గ్రామం శిల్పారామంగా నెలవు కానుంది. దేశంలో పురాతన కళలు, సంప్రదాయాలు మరిచిపోకుండా, వాటిని రక్షించే క్రమంలో పల్లె సోయాగం సాంస్కృతిక వైభవాన్ని సంప్రదాయంను విరజిల్లెల కోమటి చెరువు గొప్ప ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది. సుమారు 6 నుంచి 15 ఎకరాలలో నిర్మాణం కాకుంది. క్రాఫ్ట్ మ్యూజియం, కల్చరల్ మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, లైబ్రరీ, ఆడిటోరియం, వర్క్ షాప్స్, రీసర్చ్, డిజైన్ సెంటర్‌లు ఉన్నాయి. ఇవేకాక ఆర్టిస్టులకు, విజిటర్స్‌కు వసతి సదుపాయాలు కలవు. మంత్రి హరీష్ రావు కృషితో సిద్దిపేటలో మరో పర్యాటక కేంద్రం ఏర్పాటు కానుంది.

## యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం

- రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి

**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

యాదవుల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో యాదవులకు గొర్రెల పంపిణీపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి కుల వృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో వారికి గొర్రెలను, చేపపిల్లలను అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి యాదవులు గొర్రెల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రెండవ విడత గొర్రెల పంపిణీ ద్వార మండలంలో వచ్చే గొర్రెల యూనిట్లను ప్రతి యాదవులు సద్వినియోగం చేసుకుని ఉపాదితో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు బలయ్యయాదవ్‌తో పాటు గ్రామ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నస్కల్ రోడ్డు పనులు ప్రారంభం



**నవతెలంగాణ - నిజాంపేట**

నిజాంపేట మండల కేంద్రం నుంచి నస్కల్, నందగోకుల్, రాంపూర్, చల్మెడ, కమాన్ వరకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కృషి చేస్తున్నారని ఇందులో భాగంగా రూ.18 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. గత పాలకుల హయాంలో మాటలకు తప్ప చేతుల్లో చూపించలేదని, ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, లక్ష్మీ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## 25న నియోజకవర్గస్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**నవతెలంగాణ-నర్సాపూర్**



నర్సాపూర్‌లో ఈ నెల 25వ తేదిన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్లీనరీకి నర్సాపూర్ నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలన్నారు. ఈ ప్లీనరీ సమావేశం నర్సాపూర్‌లో ఉదయం 12 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామాన టిఆర్ఎస్ జెండా ను ఎగరవేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, శివంపేట్ ఎంపీ పి హరికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, నర్సాపూర్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భోగ శేఖర్ శివంపేట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్. నాయకులు హబీబ్ ఖాన్ రమణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సమాజ సేవ కోసమే కేఆర్ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు

**నవతెలంగాణ - సిద్దిపేట:** సమాజ సేవ కోసమే కేఆర్ ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని కెఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల వంశీధర్ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం స్థానిక మాడ్రన్ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద అంబలి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు ప్రాంతాల్లో వేసవి తాపం నుండి పేద ప్రజలు సేద తీరడానికి అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి క్రికెట్ కిట్లను గతంలో అందజేసినట్లు తెలిపారు. సమాజ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, కొండా రాజ్ కుమార్, ఏజస్ పటేల్ , సురేందర్ గౌడ్, యూసుఫ్, బొంబోతుల శ్రీనివాస్ గౌడ్, మహంకాళి రవీ, చిన్న, వెంకట్, కిరణ్ , ఈశ్వర్, వెంకట్, రమేష్, గిరి, శ్రీకాంత్ వర్మ , ప్రసాద్, శశి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీలను తగ్గించుకుందాం

- ఎంపీపీ తాండ పాండు గౌడ్

**నవతెలంగాణ-మర్కుక్**

గృహ వినియోగదారులకు విద్యుత్తు చార్జీల భారం పడకుండా టీఎస్ రెడ్ కో ద్వారా అందిస్తున్న ఫ్యాన్లను ఉపయోగించి విద్యుత్ భారాన్ని తగ్గించుకోవచ్చని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా 28 వాట్స్ బిఎల్ డిసి ఎనర్జీ ఎఫిషియన్సీ ఫ్యాన్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన 100కు పైగా ఫ్యాన్లను ఎంపీపీ, గ్రామ సర్పంచ్ మొండి బాగ్య బిక్షపతితో కలిసి డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ రెడ్ కో గృహ వినియోదారులకు గ్రామంలో శత శాతం సోలార్ పలకలను అందజేసినట్లు చెప్పారు. గ్రామంలో విద్యుత్ బిల్లులు మోత తప్పిందన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి



మరింత విద్యుత్ మోతను తగ్గించుకోవడానికి బీఎల్ డి సి ఎనర్జీ ఎఫిషియన్స్ ఫ్యాన్స్‌ను అందించడం శుభ పరిణామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి డ్వాక్రా మహిళా సభ్యురాలైన వారికి ఈ అవకాశం ఉందన్నారు. ప్రతి ఇంటి యజమాని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ రెడ్ కో జిల్లా మేనేజర్ రామ్మోహన్ రావు, ఉప సర్పంచ్ కనకయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు పాండు, నవీన్ రెడ్డి, బాలచంద్రం, సంగ నవీన్, వెంకట్ రెడ్డి, డ్వాక్రా మహిళా సభ్యులు తదితరులున్నారు.

## గొర్రెల పెంపక దారులకు అవగాహన సదస్సు

**నవతెలంగాణ-టేక్మాల్**

జీవాలను సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా పశు వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ విజయ శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదికలో, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, సమగ్ర గొర్రెల అభివృద్ధి పథకము ద్వారా ఎంపికైన లబ్ధిదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గొల్ల కురుమలు అభివృద్ధి చెందడం కోసం, వినూత్న పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ఇలాంటి మహత్తర అవకాశం మళ్ళీ రావడం, ఎంతో అదృష్టమన్నారు. లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జెమ్లా నాయక్, ఎంపీపీ చింతా స్వప్న రవి, తహశీల్దార్ హర్థిప్ సంగ్, ఎంపిడిఓ భారతి, డాక్టర్ రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటీసీలు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.